22 . 04. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి : 07 సంచిక : 309 , పేజీలు : 12 వెల : రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## భూ వివాదాల పరిష్కారంలో సువర్ణాధ్యాయం



3లో



2లో

## మేఘాలయ పర్యటనకు మంత్రి సీతక్క



3లో

## యాసంగి వరిధాన్యం సేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలి - అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

- పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు
- ఏప్రిల్ 23న ఉదయం 7 గంటలకు ప్రారంభంకానున్న పోలింగ్
- మే 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- తమిళనాడులో ఓటు హక్కు వినియోగించుకోనున్న 5.67 కోట్ల మంది ప్రజలు



# తమిళనాడు, బంగాల్‌లో 2 ఎన్నికల ప్రచారానికి తెర

**తమిళనాడు, వెలుతురు ఏప్రిల్ 21 :** తమిళనాడు, బంగాల్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు ముగిసింది. రాజకీయ నేతల ప్రసంగాలు, భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో మారుమోగిన మైకులు ఈ సాయంత్రం 6 గంటల తర్వాత మూగబోయాయి. చివరి రోజు అన్ని పార్టీలు ముమ్మర ప్రచారం నిర్వహించాయి. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు, బంగాల్‌లో తొలి విడతలో 152 సీట్లకు ఈ నెల 23న పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. తమిళనాడులో ముగిసిన ఎన్నికల ప్రచారం తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఆ రాష్ట్రంలో ఉన్న మొత్తం 234 శాసనసభ స్థానాలకు ఒకే విడతలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. మొత్తం 4 వేల 23 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారు 5.73 కోట్ల మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వయోవృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఇప్పటికే ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు, వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మే 4న ఓట్లు లెక్కించి ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది.

## మేము రామమందిరం నిర్మిస్తే, మమత సన్నిహితుడు బాబ్రీ మసీద్ కడుతున్నారు

- ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభ ఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని అమిత్ షా హామీ
- బంగాల్‌లో అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని వెల్లడి



**బంగాల్ వెలుతురు ఏప్రిల్ 21:** బంగాల్‌లో తొలి విడత ఎన్నికలు సమీపించిన వేళ అధికార టీఎంసీపై విరుచుకుపడ్డారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. తాము రామమందిరం నిర్మిస్తే, మమతా బెనర్జీ సన్నిహితుడు బాబ్రీ మసీద్ నిర్మిస్తున్నాడని దుయ్యబట్టారు. బంగాల్ భారత్‌లోనే అంతర్భాగమని, బాబ్రీ మసీద్‌ను ఎవరు నిర్మిస్తున్నా అంగీకరించేది లేదని తేల్చి చెప్పారు.

రాష్ట్రాన్ని చొరబాటుదారుల రహితంగా మార్చేందుకు బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ప్రజలకు లభించిన ఒక అవకాశమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభ ఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

సల్‌బోని, పశ్చిమ బర్ధమాన్‌లోని కుల్టీలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఒకప్పుడు కుల్టీ దేశంలో ఇనుప ఖనిజ ఉత్పత్తికి కేంద్రంగా ఉండేది. కానీ మమతా బెనర్జీ ప్రభుత్వం దానిని మోకరిల్లేలా చేసింది. మేము ఈ ఇనుప నగరాన్ని దాని పూర్వ వైభవానికి తీసుకువస్తాము. అక్రమ మైనింగ్‌ను అరికడతాం. ఈ

మిగతా 2లో

## ఉద్యోగస్తులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వహించాలి



2లో

- మహనీయుల ఆలోచన మేరకు ముందుకెళ్లాలి.
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో మీదే కీలక పాత్ర
- సచివాలయ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా
- సచివాలయంలో మహనీయుల జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## మావోయిస్టుల్లా బీఆర్ఎస్ కూడా కనుమరుగవుతుంది: రఘునందన్ రావు



2లో

- జగిత్యాల నుంచి జైత్రయాత్ర ప్రారంభమన్న బీఆర్ఎస్‌కు బీజేపీ ఎంపీ కౌంటర్
- కేసీఆర్ హయాంలో అవినీతి జరిగిందని కవిత చెప్పారన్న రఘునందన్ రావు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ బంధం ఫెవికాల్ బంధం వంటిదని చురక

## ప్రధాని మోదీని ఒక 'ఉగ్రవాది'గా అభివర్ణించిన మల్లికార్జున ఖర్గే- ఆపై వివరణ ఏమిచ్చారంటే?

- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం సమాఖ్య స్ఫూర్తికి దక్కిన విజయం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు



3లో

## రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ: జీవన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

- 2015లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో ఓటుకు నోటు కేసులో దొరికిపోయారని ఆరోపణ
- మేం పాలన మార్పు కోరుకుంటున్నాం కానీ రేవంత్ రెడ్డికి కీడు జరగాలని కోరుకోవడం లేదని వ్యాఖ్య
- కేసీఆర్ లేకుంటే ఆయన ముఖ్యమంత్రి అయ్యేవాడా అని ప్రశ్న



2లో



3లో

## రాహుల్ గాంధీ స్థానం కోసం రేవంత్ రెడ్డి తాపత్రయం

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా... కేసీఆర్ మరో కీలక సమావేశం ఏర్పాటు

- 27న తెలంగాణ భవన్‌లో అత్యున్నత స్థాయి సమావేశం పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా భేటీ
- భవిష్యత్ పోరాటాలకు శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్న గులాబీ బాస్



2లో




2లో

## తెలంగాణలో యువత అంతా ఏమైంది?.. 75 ఏళ్ల వ్యక్తి నవ యువకుడా? : కేసీఆర్ సభపై కవిత సెటైర్లు

- 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్న కల్వకుంట్ల కవిత
- మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
- యూత్ రాజకీయాల్లోకి రావాలంటూ జాగృతి అధ్యక్షురాలు పిలుపు
- తన పార్టీలో యువతకు ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని వ్యాఖ్య
- జీవన్ రెడ్డి చేరికపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన కవిత
- ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటన

## కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను.. కానీ: హరీశ్ రావు

- తన ఢిల్లీ పర్యటనపై రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని విమర్శ
- విషయం ఉన్నవారు ఎవరూ ఇలాంటి పనులు చేయరన్న హరీశ్ రావు
- రేపు సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ ఉందని వెల్లడి



2లో

# తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికల ప్రచారానికి తెర

**డీఎంకే- ఎన్డీయే కూటమి అమీతుమీ**

రాష్ట్రంలో ప్రధానంగా రెండు బలమైన కూటముల మధ్య పోటీ నెలకొంది. ఈ ఎన్నికల బరిలో డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఎన్డీయే కూటమి అమీతుమీ తెల్చుకోనున్నాయి. వీటితో పాటు నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' కూడా తన సత్తచాటడానికి సిద్ధమైంది. తమిళనాడులో అధికార ఐవీఖ పార్టీ మొత్తంగా 164 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇందులో భాగంగా కొలత్తూరు నుంచి ముఖ్యమంత్రి వీ.ఖ. స్టాలిన్ బరిలో ఉన్నారు. డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ (చెపాక్-తిరువల్లికేణి), సెంథిల్ బాలాజీ (కోయంబత్తూరు సౌత్) సహా ఇతర మంత్రులు పోటీ చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి నుంచి అన్నాడీఎంకే అగ్రనేత ఎడప్పాడి కె. పళనిస్వామి (ఎడప్పాడి), బీజేపీ నేతలు ఎల్.మురుగన్, తమిళసై సౌందరరాజన్ బరిలో ఉన్నారు. విజయ్ నేతృత్వంలోని ౦ఎఖ మొత్తం 234 స్థానాల్లో పోటీ చేస్తుండగా, విజయ్ పెరంబూర్, తిరుచ్చి తూర్పు నుంచి పోటీ చేస్తున్నారు.

**బంగాల్ తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం**

బంగాల్ శాసనసభ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం ముగిసింది. ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మొత్తం 1,478 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 16 జిల్లాల్లో పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.82 కోట్ల మంది ఓటర్లు ఉండగా మొదటి విడత ఎన్నికల్లో సుమారు 3.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. దాదాపు 10 వేల 361 పోలింగ్ కేంద్రాలను పూర్తిగా మహిళా సిబ్బందితోనే నిర్వహించనున్నారు. వృద్ధులు, వికలాంగులకోసం వీల్ చైర్లు, ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి వసతులను కల్పించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**2.5 లక్షల మంది సాయుధ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు**

మరోవైపు ఎన్నికలు సజావుగా సాగేందుకు సుమారు 2.5 లక్షల మంది సాయుధ సిబ్బందిని ఎన్నికల సంఘం మోహరించింది. 8 వేల కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైన విగా గుర్తించారు. మాల్దా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఈసారి ఎన్నికల ప్రచారంలో ఎస్ఐఆర్ అంశం రాజకీయంగా తీవ్ర వివాదస్పదమైంది. ఒక్క ముర్షిదాబాద్‌లోనే 7.4 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించడం రాజకీయ దుమారం రేపింది. బంగాల్‌లో మిగిలిన 142 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. వీటితో పాటు ఇటీవల జరిగిన కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రానున్నాయి.

**భవానీపూర్‌పైనే అందరి దృష్టి**

బంగాల్‌లో టీఎంసీ, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ(ఎం) బరిలో ఉండగా, తీవ్ర పోటీ మాత్రం టీఎంసీ- బీజేపీ మధ్య నెలకొంది. ముఖ్యంగా భవానీపూర్ నియోజకవర్గంపైనే అందరి దృష్టి నెలకొంది. బంగాల్ సీఎం మమతా బెనర్జీ, ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి మధ్య హోరాహోరీ పోరు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో బీజేపీకి 77 సీట్లు రాగా, మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) 213 సీట్లతో భారీ విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

**మమతా – సువేందు మధ్య హోరాహోరీ పోరు**

బంగాల్ మొదటి దశలోని కీలక అభ్యర్థుల్లో బీజేపీ, టీఎంసీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రముఖులు ఉన్నారు. ముఖ్యంగా కూచ్ బెహార్, డార్జిలింగ్, సిలిగుడి, అసన్‌సోల్, బెర్హంపూర్, కోల్‌కతా వంటి ప్రాంతాల్లోని అత్యంత కీలకమైన స్థానాలలో వీరు బరిలో ఉన్నారు. ముఖ్యంగా బంగాల్ సీఎం మమతా బెనర్జీ, ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి మధ్య హోరాహోరీ పోరు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. తొలి విడతలో బీజేపీ నుంచి దిలీప్ ఘోష్, స్వపన్ దాస్‌గుప్తా అటు టీఎంసీ నుంచి జగదీష్ చంద్ర బసునియా, సూర్యకాంత డోలుయ్, సత్యజిత్ బర్మన్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మొత్తం 284 మంది అభ్యర్థులను ప్రకటించగా తొలి విడతలో అధీర్ రంజన్ చౌదరి, మౌసమ్ నూర్, మాధవ్ రాయ్ వంటి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

**48 గంటల ముందే అంతా బంద్**

పోలింగ్‌కు 48 గంటల ముందుగానే అన్ని బహిరంగ సభలు, ఎన్నికల సంబంధిత కార్యక్రమాలు, ప్రచారం తప్పనిసరిగా నిలిపివేయాలని ఎన్నికల సంఘం 'నమూనా ప్రవర్తనా నియమావళి' (మోడల్ కోడ్ కండక్ట్) నిర్దేశిస్తోంది. 'ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951'లోని సెక్షన్ 126 (1)(ఎ) ప్రకారం ఏదైనా పోలింగ్ ప్రాంతంలో ఎన్నికల పోలింగ్ ముగియడానికి నిర్ణయించిన సమయం వరకు ఉండే 48 గంటల్లో ఆ ప్రాంతంలో ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలు నిషేధిస్తారు. అంతేకాకుండా, 'ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951'లోని సెక్షన్ 126ఏ ప్రకారం ఏప్రిల్ 9 ఉదయం 7 గంటల (అసోం, కేరళ, పుదుచ్చేరిలో పోలింగ్ ప్రారంభమైన సమయం) నుంచి ఏప్రిల్ 29 సాయంత్రం 6:30 గంటల (బంగాల్‌లో చివరి దశ పోలింగ్ ముగిసే సమయం) మధ్య కాలంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం, వాటి ఫలితాలను వెల్లడించడం నిషేధించామని ఎన్నికల సంఘం పేర్కొంది.

# మేము రామమందిరం నిర్మిస్తే, మమత సన్నిహితుడు బాబ్రీ మసీద్ కడుతున్నారు : అమిత్ షా

ప్రాంతంలో కాలుష్యాన్ని సృష్టించే స్పాంజ్ ఐరన్ ఉత్పత్తిపై సమర్థవంతమైన నిషేధాలు విధిస్తాం. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాము. అర్హులైన అభ్యర్థుల నుంచి ఉద్యోగాలను దొంగిలించి, అనర్హులకు అమ్ముతున్నారు. మమ్మల్ని అధికారంలోకి తీసుకువస్తే బంగాల్‌లో ప్రతి సంవత్సరం లక్ష మంది యువతకు మెరిట్ ఆధారిత ఉపాధి కల్పిస్తామని బీజేపీ హామీ ఇస్తోంది."

**అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తాం**

బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. కుల్టీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అమిత్ షా, ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే ఖజజని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తద్వారా బంగాల్‌లోని పౌరులందరికీ సమానమైన చట్టపరమైన రక్షణలు, హక్కులు లభిస్తాయన్నారు. నాలుగు పెళ్లిళ్లపై బీజేపీ ప్రభుత్వం నిషేధం విధిస్తుందన్నారు.

టీఎంసీ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కొన్ని వర్గాలను సంతృప్తి పరుస్తోందని విమర్శించారు. బీజేపీ మాత్రం అందరికీ న్యాయం అనే సూత్రంతో ముందుకెళ్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. "ఇక్కడ (బంగాల్) బీజేపీ సర్కార్‌ను ఏర్పాటు చేయండి. మేము యునిఫాం సివిల్ కోడ్ యూసీసీని తీసుకొస్తామని చెప్పడానికి ఈరోజు నేను ఇక్కడికి వచ్చాను.

ఇక్కడ చాలా మంది యువకులు ఉన్నారు. కొందరు నాలుగు పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. కొందరు ఒక పెళ్లి మాత్రమే చేసుకుంటున్నారు. ఇది సరైనదేనా? సోదరీమణులరా చెప్పండి.

ఎవరైనా నాలుగు పెళ్లిళ్లు చేసుకోవాలా? ఇక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయండి. అప్పుడు బంగాల్‌లో ఎవరూ నాలుగు పెళ్లిళ్లు చేసుకోలేరు. ఎవరు చేస్తున్నారో మీకు తెలుసు కదా? నాలుగు పెళ్లిళ్లపై బీజేపీ ప్రభుత్వం నిషేధం విధిస్తుంది."

**'భవిష్యత్తులో మేనల్లుడిని సీఎం చేయడమే దీదీ ఏకైక లక్ష్యం'**

మమతా బెనర్జీ జీవితంలో ఏకైక లక్ష్యం తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీని భవిష్యత్తులో బంగాల్ ముఖ్యమంత్రిని చేయడమేనని అమిత్ షా ఆరోపించారు. అయితే, తన మేనల్లుడిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలన్న 'దీదీ' కలలు ఎప్పటికీ నెరవేరవని ఎద్దేవా చేశారు. బంగాల్‌లోని పేదల కోసం ప్రస్తుతం అమలవుతున్న ఏ ప్రజా సంక్షేమ పథకాన్ని కూడా బీజేపీ రద్దు చేయదని హామీ ఇచ్చారు. వాస్తవానికి, తాము ఇంకా అదనపు పథకాలను కూడా ప్రారంభిస్తామని అన్నారు. సందేశ్‌ఖాలీతో పాటు, ఆర్.జి. కర్ ఆసుపత్రి, సౌత్ కలకత్తా లా కళాశాల దుర్గాపూర్‌లోని వైద్య కళాశాల ప్రాంగణాల్లో జరిగిన నేరాలను ప్రస్తావించారు. మహిళలకు భద్రతను కల్పించడంలో విఫలమయ్యారంటూ ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల బాధ్యతలను పర్యవేక్షిస్తున్న ఒక మహిళగా ఉండి, రాత్రి 7 గంటల తర్వాత మహిళలు తమ ఇళ్లకే పరిమితం కావాలని చెప్పినందుకు దీదీ సిగ్గుపడాలని అన్నారు. అర్ధరాత్రి తర్వాత కూడా మహిళలు వీధుల్లో సంచరించినా, వారికి భద్రతను, రక్షణను తాము కచ్చితంగా కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**దశాబ్దాల నాటి గూర్ఖా సమస్యను ఆరు నెలల్లోనే పరిష్కరిస్తాం**

అంతకుముందు బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే దశాబ్దాల నాటి గూర్ఖా సమస్యను ఆరు నెలల్లోనే పరిష్కరిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. గూర్ఖాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని బీజేపీ తప్ప మరే ఇతర పార్టీ కూడా కనుగొనలేదని పేర్కొన్నారు. గూర్ఖా సమాజం పట్ల తృణమూల్ కాంగ్రెస్ చేస్తున్న అన్యాయాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. గూర్ఖాలాండ్ ఉద్యమంలో పాల్గొన్న వారిపై ఉన్న కేసులను ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గూర్ఖాల డిమాండ్లను పరిష్కరించేందుకు బీజేపీ ఒక పరిష్కారాన్ని తీసుకువస్తుందని చెప్పారు. డార్జిలింగ్‌లో జరిగిన ర్యాలీలో అమిత్ షా ఈ మేరకు ప్రసంగించారు.

# ఉద్యోగస్తులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వహించాలి

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:** మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం సచివాలయంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్ని రోజులు శక్తి ఉంటే అన్ని రోజులు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్యోగుల సంక్షేమ కోసం నిరంతరం పాటుపడతానని స్పష్టం చేశారు. అంబేద్కర్ సూచించిన విధంగా కేవలం చదువు ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని చెప్పారు.

అందులో భాగంగానే లోయర్ ట్యాంక్ బండ్ సమీపంలో అంబేద్కర్ నాలెడ్జి సెంటర్ అలాగే నింబోలి అడ్డ లో ఒక లైబ్రరీ , హాస్టల్ ను ఏర్పాటుకు బడ్జెట్ లో ముఖ్యమంత్రి గారు నిధులు కేటాయించారని గుర్తు చేశారు. మహనీయులు చూపిన మార్గంలో ఉద్యోగస్తులందరూ నడవాలని తద్వారా ఆయా వర్గాలకు మేలు కలిగే విధంగా ప్రభుత్వం నిర్దేశించిన పథకాలను క్షేత్రస్థాయిలో అందేలా ఉద్యోగస్తులదే ఈ యొక్క పాత్ర కాబట్టి అందుకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మనందరం ఒక గొప్ప సందర్భంలో కలుసుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నన్నారు. ఈ ఏప్రిల్ మాసం భారత దేశ చరిత్రలో ఒక విశిష్టమైన నెల అని పేర్కొన్నారు . ఎందుకంటే ఈ నెలలోనే మహనీయులు అయిన బాబు జగ్జీవన్ రామ్, డా.బి ఆర్ అంబేద్కర్, జ్యోతిబా పూలే లాంటి గొప్ప మహానుభావులు గారు జన్మించారనీ తెలిపారు. వీరు కేవలం వ్యక్తులు మాత్రమే కాదు – ఒక ఆలోచన, ఒక ఉద్యమం, ఒక సమానత్వ దార్శనికత అని తెలిపారు. ఈ దేశానికి వారు చేసిన సేవలు అపారమైనవి. సామాజిక న్యాయం, సమాన హక్కులు, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను మనకు అందించారనీ తెలిపారు.

ఈ సచివాలయంలో పని చేస్తున్న మన 320 మంది ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తులు కూడా వారి ఆలోచనలను ఆచరణలో పెట్టే బాధ్యతను మోస్తున్నారు. మనం కేవలం ఉద్యోగస్తులు మాత్రమే కాదు ప్రజలకు సేవ చేసే ప్రతినిధులు అని వ్యాఖ్యానించారు. మహనీయులు సూచించిన మార్గంలో మనం ముందుకు సాగాలన్నారు.

ముఖ్యంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగస్తుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న భీమా పథకాలు, ఆరోగ్య సదుపాయాలు, ఉద్యోగ భద్రత, పెన్షన్ విధానాలు ఇవన్నీ ఉద్యోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయన్నారు. ఇవి కేవలం ప్రయోజనాలు మాత్రమే కాదు, ఉద్యోగులపై ప్రభుత్వ నమ్మకానికి సంకేతాలనీ అభివర్ణించారు.

**ఇప్పుడు మన బాధ్యత...**

ప్రజలకు సేవలను పారదర్శకంగా, సమర్థవంతంగా అందించడ మే మన ముందు ఉన్న గొప్ప లక్ష్యం అని అన్నారు.

ప్రతి పౌరుడు ప్రభుత్వంపై నమ్మకం పెంచుకునేలా పనిచేయడం.

మన పనితీరు ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడం కృషి చేయాలని అన్నారు.

ప్రజల మన్ననలు పొందాలంటే మన సేవలో నిష్పక్షపాతం, నిబద్ధత, బాధ్యతాయుత దృక్పథం ఉండాలన్నారు. మనం చేసే ప్రతి పని ఒక కుటుంబానికి ఒక భరోసా కలిగించాలన్నారు. మన మహనీయుల ఆశయాలను గుర్తుచేసుకుంటూ – సమానత్వం, న్యాయం, సేవ అనే మూడు సూత్రాలను మన జీవితంలో అమలు పరుచుకుందాం అని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా సచివాలయంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలని ఉద్యోగ సంఘాల నాయకులు మంత్రినీ కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరి... ముఖ్యమంత్రి గారితో సంప్రదించి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రశాంత్ సలహాదారులు సైదా , ఉద్యోగుల సంఘుల సహకార సంఘం అధ్యక్షుడు రెడ్ల రాజేశ్వర్, సునీత అడిషనల్ సెక్రటరీ, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా... కేసీఆర్ మరో కీలక సమావేశం ఏర్పాటు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సందర్భంగా, పార్టీ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 27వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అత్యున్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా ఈ భేటీ జరగనుంది.

పార్టీ సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమంపై కేసీఆర్ ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని రీ-ఆర్గనైజ్ చేసే దిశగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జెడ్పీ మాజీ చైర్మన్లను ఆహ్వానించారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, భవిష్యత్ పోరాటాల కోసం శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యంగా రజతోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా ఒక భారీ యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించే అవకాశం ఉంది.

# మేఘాలయ పర్యటనకు మంత్రి సీతక్క

## అంగన్వాడీ సేవలను పరిశీలించనున్న మంత్రి

**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 21:** మేఘాలయ రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బుధవారం నాడు మేఘాలయకు పర్యటనకు వెళ్లనున్నారు. స్టేట్-టు-స్టేట్ భాగస్వామ్య కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు మంత్రి అక్కడి కార్యక్రమాలను పరిశీలించనున్నారు. ఈ పర్యటనలో మహిళా శిశు అభివృద్ధి రంగంలో మేఘాలయ అమలు చేస్తున్న పలు కీలక కార్యక్రమాలను మంత్రి అధ్యయనం చేయనున్నారు. ముఖ్యంగా "మిషన్ 1000 డేస్", Early Childhood Development (ECD) కార్యక్రమాలు, అంగన్‌వాడి కేంద్రాల అభివృద్ధి వంటి అంశాలను పరిశీలించనున్నారు. అలాగే మహిళా శిశు సంక్షేమంపై ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, ఇతర సాంకేతిక భాగస్వామ్య సంస్థలు నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. ఈ పర్యటనలో తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా కూడా మంత్రితో పాటు ఉంటారు. మేఘాలయలో అమలవుతున్న కార్యక్రమాల ద్వారా అంగన్‌వాడి కేంద్రాలను కేవలం పోషకాహారం పంపిణీ కేంద్రాలుగా కాకుండా, పిల్లల సమగ్ర అభివృద్ధికి వేదికలుగా మార్చుతున్నారు. మాతా శిశు ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యను కలగలిపిన సమగ్ర విధానంతో ఆ రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు పొందింది. తల్లిదండ్రులకు శిశు సంరక్షణ, పోషణపై అవగాహన పెంపు, రియల్‌టైమ్ మానిటరింగ్ కోసం డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థల వినియోగం, సంప్రదాయ అంగన్‌వాడి కేంద్రాలను "హ్యాపినెస్ సెంటర్ల"గా మార్చడం వంటి చర్యలు మంచి ఫలితాలిస్తున్నాయి. గర్భిణీలు, శిశువులకు పోషకాహారం అందజేయడంతో పాటు, స్థానిక మహిళా సంఘాలు, సంక్షేమ, వైద్య, విద్య, గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఈ నేపథ్యంతో మేఘాలయ రాష్ట్రం అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను తెలుసుకుని, తెలంగాణలో అంగన్వాడీ సేవలను బలోపేతం చేసే లక్ష్యంతో మంత్రి సీతక్క ఈ పర్యటన చేపడుతున్నారు.

# మావోయిస్టుల్లా బీఆర్ఎస్ కూడా కనుమరుగవుతుంది: రఘునందన్ రావు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21 :** గతంలో జగిత్యాల నుంచి జైత్రయాత్ర చేసిన నక్సలైట్లు ఆపై మావోయిస్టులుగా మారి కనుమరగయ్యారని, అలాగే బీఆర్ఎస్ కూడా కనుమరుగవుతుందని తెలంగాణ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. జలదృశ్యంలో టీఆర్ఎస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌గా మారిన ఆ పార్టీ అదృశ్యం కావడం ఖాయమని అన్నారు. జగిత్యాల నుంచే తమ జైత్రయాత్ర ప్రారంభం కాబోతుందన్న బీఆర్ఎస్ అధినేత వ్యాఖ్యలకు రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో అవినీతి జరిగిందని స్వయంగా ఆయన కూతురు కవిత చెప్పారని ఆయన గుర్తు చేశారు. కవితను అప్రూవర్‌గా మార్చి నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తిట్లను మానుకుని ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. నిన్న జరిగిన బహిరంగ సభలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరూ తుపాకీ రాముడి మాటలే మాట్లాడారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బంధం వీణావాణిల వంటిదని అన్నారు. వారు పైకి వేరుగా కనిపిస్తున్నప్పటికీ, రెండు పార్టీలు ఒకటేనని విమర్శించారు. అందుకే కేసీఆర్, రేవంత్ రెడ్డిలు ఒకరినొకరు కాపాడుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో ప్రధాని మోదీ తెలంగాణకు వస్తే బీఆర్ఎస్ వాళ్లు ఫుల్ పేజీ ప్రకటనలు ఇచ్చి ఆయన వార్తలు రాకుండా కుట్ర చేశారని ఆరోపించారు. ఇప్పుడు అదే రీతిలో పేపర్లో చెరి సగం వార్తలు రావాలని ఇద్దరూ డ్రామాలు ఆడారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డిని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కంపెనీ మేనేజ్ చేస్తోందని ఆరోపించారు. ఈ కంపెనీకే మూసీ పనులను కూడా అప్పగిస్తున్నారని అన్నారు. కేసీఆర్ చేసిన లక్ష కోట్ల అవినీతిని కక్కిస్తామని రాహుల్ గాంధీ చేత చెప్పించిన రేవంత్ రెడ్డి ఆ దిశగా ఏమీచేయడంలేదని అన్నారు.

# రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ: జీవన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా నాయకులకు తొత్తుగా మారిపోయారని నిన్న బీఆర్ఎస్ పార్టీలో చేరిన జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి విమర్శించారు. ఆయన మొదటి నుంచి సీమాంధ్ర నాయకుల చేతిలో కీలుబొమ్మగానే ఉంటున్నారని అన్నారు. 2015లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో, వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా చేయాలనే ఉద్దేశంతో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి దొరికిపోయారని పేర్కొన్నారు. ఆయనకు రాజ్యాంగం పట్ల గౌరవం లేదని విమర్శించారు. ఆయన ఆంధ్రా తొత్తులా మారి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలన పోయి కేసీఆర్ పాలన రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మేం పాలన మార్పు కోరుకున్నాం తప్ప, భౌతికంగా రేవంత్ రెడ్డి కీడును తాము కోరుకోలేదని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యారంటే అది కేసీఆర్ పుణ్యమే అన్నారు. కేసీఆర్ ఉద్యమించకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. అలాంటి ఉద్యమనాయకుడిని పట్టుకుని ఉరితీస్తానని అంటావా అని ప్రశ్నించారు. జగిత్యాలలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సమయంలోనే రేవంత్ రెడ్డి కావాలని మేడిగడ్డ పర్యటనను పెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదని, కానీ రేవంత్ రెడ్డి తానే ఎప్పటికీ ముఖ్యమంత్రిగా ఉంటానని చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అన్నీ గమనిస్తోందని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే బీజేపీలో చేరారని... ఎన్డీఏకు, రేవంత్ రెడ్డికి మధ్య చంద్రబాబు వారధిగా ఉన్నారని అన్నారు. తనను చంద్రబాబు కాపాడుతారని ఆయన భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ అధిష్ఠానం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడంలేదని అన్నారు.

నాదెండ్ల భాస్కరరావు అంశం గురించి రేవంత్ రెడ్డి తెలియకుండా మాట్లాడుతున్నారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు నాదెండ్ల భాస్కరరావుకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. ఆయనకు మద్దతుగా తాను మంత్రి పదవికి రాజీనామా చేశానని వెల్లడించారు. తనను ఎవరూ తొలగించలేదని, తనంతట తానే రాజీనామా చేశానని అన్నారు. తనతో పాటు ఇందిరాగాంధీ, కాంగ్రెస్ సహా అందరూ నాదెండ్లకు మద్దతుగా నిలిచారని వెల్లడించారు. ఈ విషయం రేవంత్ రెడ్డికి తెలియదేమో అని విమర్శించారు.

# కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను.. కానీ!: హరీశ్ రావు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:** తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తాను ఢిల్లీకి వెళ్లానని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయన చెప్పిన పని కోసమే తాను, వినోద్ కుమార్ తదితరులం వెళ్లామని చెప్పారు. ముఖ్యమంత్రి పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు చెప్పారు. కానీ తన ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని, మీడియా వాళ్లతో అర్థం లేని బ్రేకింగ్‌లు పెట్టించారని ఆరోపించారు. విషయం ఉన్న వారు ఎవరైనా ఇలాంటి పనులు చేయరని, విషయం లేనివారే ఇలా చేస్తారని విమర్శించారు.

**రేపు ఓటుకు నోటు కేసు విచారణ**

రేపు ఓటుకు నోటు కేసు కూడా సుప్రీంకోర్టులో విచారణకు రానుందని, ఆ కేసు గురించి న్యాయవాదులతో చర్చించామని అన్నారు. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం తరఫున అనామక లాయర్‌ను పెట్టారని విమర్శించారు. నిందితుల తరఫున మాత్రం ప్రముఖ లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారని చెప్పారు. రేపటి విచారణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముద్దాయిగా ఉన్నారని గుర్తు చేశారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్ గాంధీతో, ఉదయం బీజేపీ వారితో తిరిగారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిన్న బయటకు వచ్చినందనే రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేశారని అన్నారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సిన సొమ్మును పంట చేతికి వచ్చాక ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి, తమ పార్టీ అధినేత కేసీఆర్ స్థాయి ఏమిటో తెలంగాణ ప్రజలకు నిన్నటి బహిరంగ సభలతో అర్థమైందని అన్నారు. కేసీఆర్ జగిత్యాల సభ ప్రసంగాన్ని 36 లక్షలమంది చూస్తే, రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కేవలం 4 లక్షలమంది మాత్రమే చూశారని అన్నారు. రేవంత్ రెడ్డి తెలిసి చేశారో లేక తెలియక చేశారో కానీ కేసీఆర్ సభ సమయంలోనే రేవంత్ రెడ్డి తన సభను ఏర్పాటు చేసుకోవడంతో ఎవరి రేటింగ్ ఏమిటో తెలిసిందని అన్నారు.

## తెలంగాణలో యువత అంతా ఏమైంది?.. 75 ఏళ్ల వ్యక్తి నవ యువకుడా?:

# కేసీఆర్ సభపై కవిత సెటైర్లు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:** తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా నిలిచేందుకు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ ప్రస్థానానికి ముహూర్తం ఖరారు చేశారు. ఈ నెల 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా కొత్త రాజకీయ పార్టీని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఆమె అధికారికంగా ప్రకటించారు. తన కొత్త పార్టీలో యువతకు, తెలంగాణ ఉద్యమకారులకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరుపై, ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై ఆమె తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగిత్యాలలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ సభలో సీనియర్ నేత జీవన్ రెడ్డి ఆ పార్టీలో చేరారు. ఈ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను కవిత తీవ్రంగా తప్పుబట్టారు. 75 ఏళ్ల కురువృద్ధుడిని పార్టీలో చేర్చుకుని, ఆయనకు 25 ఏళ్లు తగ్గిపోయాయని, నవ యువకుడిగా అద్భుతాలు చేస్తారని కేసీఆర్ పొగడటం హాస్యాస్పదమన్నారు. అలాంటప్పుడు రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువకులు ఏమవ్వాలని ఆమె ప్రశ్నించారు. యువత ఆకాంక్షలను గుర్తించడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పచ్చి తెలంగాణ వ్యతిరేకి అయిన జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకుని, తెలంగాణ పునర్నిర్మాణం గురించి మాట్లాడటం దారుణమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉట్టి కథలు చెబుతుంటే, అధికార కాంగ్రెస్ పార్టీ పిట్ట కథలు చెబుతోందని, కానీ ఏ ఒక్కరూ ప్రజల కష్టాల గురించి మాట్లాడటం లేదని కవిత విమర్శించారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలు తప్పు చేశారని కేసీఆర్ అనడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి వారిని తప్పుబట్టడం సరికాదన్నారు. బీఆర్ఎస్ సభలో బీజేపీని పల్లెత్తు మాట అనలేదని, మహిళా రిజర్వేషన్ల ఊసే ఎత్తలేదని ఆమె మండిపడ్డారు. రాజకీయ పునరేకీకరణ పేరుతో ఆ పార్టీ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తోందని దుయ్యబట్టారు. కొత్త పార్టీ ప్రకటన నేపథ్యంలో నగరవ్యాప్తంగా ఫ్లెక్సీలు, బ్యానర్ల ఏర్పాటు విషయంలో జీహెచ్ఎంసీ అధికారులు సహకరించాలని, అడ్డంకులు సృష్టించవద్దని కవిత కోరారు. ప్రజాస్వామ్యంలో కొత్త శక్తులు ఎదిగేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో తమ సమస్యల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెకు కవిత తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ప్రజల గొంతుకగా నిలిచేందుకే తాను నూతన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె వెల్లడించారు..

# రాహుల్ గాంధీ స్థానం కోసం రేవంత్ రెడ్డి తాపత్రయం

- దక్షిణాదికి అన్యాయమంటూ గగ్గోలు వెనుక అసలు కుట్ర ఇదే
- జమిలి ఎన్నికలొస్తే బీజేపీ గెలుస్తుందనే భయం రేవంత్ కు పట్టుకుంది
- రాహుల్ గాంధీని జనం విశ్వసించడం లేదు కాబట్టే ఆ స్థానాన్ని ఆక్రమించేందుకు రేవంత్ డ్రామాలు
- డీలిమిటేషన్ బిల్లును అడ్డుకుని దక్షిణాదికి అన్యాయం చేసింది రేవంత్, స్టాలినే
- మహిళా బిల్లును అడ్డుకుని కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, టీఎంసీ తప్పు చేశాయి
- ఆ పార్టీల దృష్టిలో మహిళలంటే సోనియా, ప్రియాంక, డింపుల్, కనిమొళి మాత్రమే
- వాళ్లకు పదవులిస్తే మహిళలకు న్యాయం జరిగినట్లేనని భావిస్తున్నారు
- సాధారణ మహిళలు చట్టసభల్లోకి వస్తే కుటుంబ పార్టీల పునాదులు కదిలిపోతాయనే భయం పట్టుకుంది
- అందుకే మహిళా భిల్లును అడ్డుకున్నాయి
- గంట సేపు టైమిస్తే డీలిమిటేషన్ బిల్లును పెట్టి దక్షిణాదికి న్యాయం చేస్తామని అమిత్ షా చెప్పారు
- అయినా వినకుండా అడ్డుకుని దక్షిణాదికి తీరని ద్రోహం చేశారు
- తెలంగాణ బిల్లును పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీలు అడ్డుకుంటే అడ్డుకున్నది బీజేపీయే
- బీఆర్ఎస్ తో బీజేపీ పొత్తు కల్ల
- బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని అధికారం పంచుకున్న చరిత్ర కాంగ్రెస్ దే
- రేవంత్ రెడ్డి, స్టాలిన్ లపై మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 21:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్థానాన్ని ఆక్రమించాలని తాపత్రయపడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అందులో బాగంగానే డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని అన్నారు. జమిలి ఎన్నికలొస్తే తెలంగాణలోనూ బీజేపీ విజయం తథ్యమని రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందన్నారు. మంగళవారం రోజున కరీంనగర్ లో మీడియాతో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుపై బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, స్టాలిన్ లపై మండిపడ్డారు.
ఏమన్నారంటే... డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను అడ్డుకుని ఏదో గొప్ప పని చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ప్రజలంతా రేవంత్ ను చీదరించుకుంటున్నారనే సంగతి మర్చిపోయారు. కనీసం ఇంటెలిజెన్స్ నుండి సమాచారం తెప్పించుకుంటే బాగుండేది. ఇవేవీ లేకుండా రాహుల్ గాంధీ స్థానంలో రేవంత్ రెడ్డి కూర్చోవాలని తాపత్రయపడుతున్నారు. ఎందుకంటే రాహుల్ గాంధీని ప్రజలు లీడర్‌గా అంగీకరించడం లేదు. ఆ స్థానంలోకి రావాలని తహతహలాడుతున్నారు.
మహిళా బిల్లును అడ్డుకుని రేవంత్ రెడ్డి, స్టాలిన్ సహా విపక్షాలు చాలా పెద్ద తప్పు చేశాయి. కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే, ఎన్సీపీ పార్టీల దృష్టిలో మహిళలంటే సోనియా, ప్రియాంకగాంధీ, డింపుల్ యాదవ్, కనిమొళి, సుప్రియా సూలే మాత్రమే. వాళ్లకు పదవులు, సీట్లు ఇస్తే మహిళలందరికీ న్యాయం జరిగినట్లేనని అనుకుంటున్నారు. అందుకే సాధారణ మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తానంటే అడ్డుకోవడం లేదు. ఎందుకంటే సాధారణ మహిళలకు చట్టసభల్లోకి వస్తే... వారసత్వ కుటుంబ పార్టీల పునాదులు కదిలిపోతాయనే భయం పట్టుకుంది. అందుకే అడుగడుగునా అడ్డుకుంటున్నారు. దేశంలో 52 కోట్ల జనాభా ఉన్నప్పుడు 543 పార్లమెంట్ సీట్లు ఉండాలని నిర్ణయించారు. నేటికీ అదే కొనసాగుతోంది. దేశ జనాబా 140 కోట్లు దాటిన నేపథ్యంలో ఎంపీ సీట్ల సంఖ్యను 816 ఎంపీ సీట్లు చేయాలని మోదీ నిర్ణయించారు. జనాభా లెక్కలతో సీట్లు కేటాయిస్తే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని మోదీ గ్రహించి ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచి ఏ రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాలని బిల్లును పెట్టారు. దీంతోపాటు అస్తవ్యస్తంగా ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు క్రమబద్దీకరించాలని నిర్ణయించి పార్లమెంట్ లో డీలిమిటేషన్ బిల్లు పెడితే... అడ్డుకుని రేవంత్, స్టాలిన్ సహా కుటుంబ పార్టీలు దక్షిణాదికి తీరని అన్యాయం చేశారు. పార్లమెంట్ లో గంట సేపు సమయమిస్తే... ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచుతూ డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడతామని అమిత్ షా చెప్పారు. తద్వారా దక్షిణాదికి న్యాయం చేస్తామని చెబితే... అడ్డుకున్నది ఎవరు కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, టీఎంసీ, ఎన్సీపీ పార్టీలే కదా....

# న్యాయ వ్యవస్థలో మహిళలకు అన్యాయం.

- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కి కాపు

**పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు లేఖ**



**విజయవాడ వెలుతురు ఏప్రిల్ 21:** స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాల కాలం పూర్తి అయినప్పటికి సుప్రీంకోర్టు లో 34 మంది న్యాయమూర్తులలో కేవలం ఒక్క మహిళా న్యాయమూర్తి మాత్రమే సేవలు అందిస్తున్నారని, హైకోర్టులలో మొత్తం 813 లో కేవలం 116 మంది మాత్రమే మహిళా న్యాయమూర్తులు ఉన్నారు అని, వెంటనే 33 శాతం మహిళా న్యాయమూర్తులను నియమించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఐఏఎస్ అధికారులలో కూడా మహిళలు కి 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రధాని మోడీని కోరారు. గతంలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి గా ఉన్న పి.శివశంకర్ చేసిన కొన్ని సంస్కరణలు అమలు చేయడం వల్ల దళితులు,మహిళలు,బిసి న్యాయమూర్తులు సుప్రీంకోర్టు జడ్జ్, చీఫ్ జస్టిస్ లు అయ్యారని శ్రీనివాస రావు పేర్కొన్నారు. శివశంకర్ హైకోర్టు న్యాయమూర్తి కాకుండా 3 సార్లు అడ్డుకున్నారు అని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఏలో చేర్చాలి

**- కోట్ల పుష్పలత ముదిరాజ్**



**చేవెళ్ల వెలుతురు ఏప్రిల్ 21:** 18/4 /2026 నాడు కొడంగల్ నుండి ప్రారంభమైన బిసి ఏ ఇంప్లిమెంట్ కై ప్రారంభమైన పాదయాత్ర నాల్గవ రోజు చేవెళ్లకి చేరుకోవడం జరిగింది చేవెళ్లలో ముదిరాజ్ సంఘ ప్రెసిడెంట్ నరసింహన్న గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వారికి వారి సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం పాదయాత్ర బృందం శ్రీ చండి ముదిరాజ్ మచ్చుకార సంఘం

# ప్రధాని మోదీని ఒక 'ఉగ్రవాది'గా అభివర్ణించిన మల్లికార్జున ఖర్గే- ఆపై వివరణ ఏమిచ్చారంటే?

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:** ప్రధాని నరేంద్ర మోదీని ఉగ్రవాదిగా అభివర్ణిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. అయితే దీనిపై వెంటనే స్పందించిన ఆయన, తాను ఆ ఉద్దేశంతో అనలేదని, ప్రధాని మోదీ ప్రజలను, రాజకీయ పార్టీలను భయభ్రాంతులకు (టెర్రరైజింగ్) గురిచేస్తున్నారనే అర్థంలో అన్నానని వివరణ ఇచ్చారు.

**ఇంతకీ ఖర్గే ఏమన్నారంటే?**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీతో ఏఐఏడీఎంకే పొత్తుపెట్టుకోవడాన్ని ప్రశ్నిస్తూ ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "అన్నాదురై ఫొటో పెట్టుకునే ఏఐఏడీఎంకే వారు మోదీతో ఎలా కలుస్తారు? ఆయన ఒక ఉగ్రవాది. ఆయన పార్టీకి సమానత్వం, న్యాయంపై నమ్మకం లేదు. అలాంటివారితో వీరు చేతులు కలపడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే. అన్నాదురై, కామరాజ్, పెరియార్, కలైంజ్ఞర్ (కరుణానిధి), బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నీరుగార్చడమే. కాంగ్రెస్-డీఎంకే కూటమి సంక్షేమం, సమగ్ర వృద్ధి, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలను అందిస్తూనే ఉంటుంది" అని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఓడించడం ద్వారా కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయని ప్రధాని మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ఆరోపించిన నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే దీనిపై రాజకీయ దుమారం చెలరేగడంతో ఖర్గే వివరణ ఇచ్చారు.
"లేదు, లేదు. ఆయన (ప్రధాని మోదీ) ప్రజలను, రాజకీయ పార్టీలను భయభ్రాంతులకు గురిచేస్తుంటారు. నేను ఆయనను ఉగ్రవాది అని ఎప్పుడూ అనలేదు. నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే, మోదీ ఎప్పుడూ బెదిరిస్తూ ఉంటారు. ఈడీ, సీబీఐ వంటి సంస్థలు ఆయన చేతుల్లో ఉన్నాయి. ఇప్పుడు నియోజక వర్గాల పునర్విభజనను కూడా ఆయన తన చేతుల్లోకి తీసుకోవాలని అనుకుంటున్నారు. అందుకే ఆయన అందరినీ భయపెడుతున్నారని నేను అన్నాను. అంతేకానీ నేను ఆయనను ఉగ్రవాది అని అనలేదు."ఖర్గే వివరణ ఇచ్చినప్పటికీ బీజేపీ మాత్రం ఆయనపై విమర్శలు ఆపలేదు. పైగా కాంగ్రెస్ పార్టీని 'అర్బన్ నక్సల్ పార్టీ' అని విమర్శించింది. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ రిమోట్ కంట్రోల్ దేశ వ్యతిరేక శక్తుల చేతుల్లో ఉందని ఆరోపించింది. కేంద్ర మంత్రి పీయూశ్ గోయెల్ సైతం ఖర్గే వ్యాఖ్యలను ఖండించారు. ప్రధాన మంత్రి మోదీని అవమానించినందుకు గాను కాంగ్రెస్ ఆయనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**బీజేపీ ప్రమాదకరమైన ఆట ఆడుతోంది!**

మరోవైపు మహిళా రిజర్వేషన్లను నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)తో ముడిపెట్టడం ద్వారా బీజేపీ ఒక ప్రమాదకరమైన ఆట ఆడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవ డాన్ని ఆయన స్వాగతించారు. మంగళవారం తమిళనాడులోని వేళచ్చేరిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, రాజ్యాంగ సవరణ బిల్లు-2026పై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించడానికి కేంద్రం నిరాకరించిందని ఆయన ఆరోపించారు. "2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజక వర్గాల పునర్విభజనతో, మహిళా రిజర్వేషన్లను ముడిపెట్టి మోదీ సర్కార్ ప్రమాదకరమైన ఆట ఆడింది. జనాభాను విజయవంతంగా నియంత్రించిన తమిళనాడు వంటి రాష్ట్రాలను శిక్షించడమే లక్షంగా ఈ చేసింది. అందుకే ప్రతిపక్షాలు అన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. దిల్లీలో కాంగ్రెస్ ముందుండి నడిపించగా, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ వంటి పార్టీలు భుజం భుజం కలిపి ఈ బిల్లును ఓడించాయి."

**స్టాలిన్‌దే ఆ ఘనత!** 'ఈ బిల్లుకు వ్యతిరేకంగా మొదట గళమెత్తింది తమిళనాడు ముఖ్యమ ంత్రి ఎంకే స్టాలిన్. ఎందుకంటే ఇది ప్రజలకు, దక్షిణాది రాష్ట్రాలకు వ్యతిరేకమైనది అంటూ ఆయన బిల్లు ప్రతులను చింపి తగలబెట్టారు. చివరకి లోక్‌సభలో ఆ బిల్లు వీగిపోయింది. ఇది దేశంలోని ప్రతి పౌరుడి విజయం. సమాఖ్య స్ఫూర్తికి, న్యాయానికి దక్కిన విజయం. పంచాయతీలు, స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్. కనుక అది కాంగ్రెస్ విజయమే తప్ప ప్రధాని మోదీది కాదు' అని మల్లికార్జున ఖర్గే అన్నారు.

**మోదీ మోసం చేశారు!**

నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియను దేశాన్ని వంచించడంగా ఖర్గే అభివర్ణించారు. "2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును మనం ఏకగ్రీవంగా ఆమోదించాం. మరి ప్రధాని మోదీ దానిని ఎందుకు అమలు చేయలేదు? 30 నెలలపాటు దానిని ఆయన కోల్డ్ స్టోరేజీలో పెట్టారు. వాస్తవానికి మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని నేను ప్రధాని మోదీకి, రిజిజుకు 3సార్లు లేఖలు రాశాను. చివరకు దీనిపై చర్చలకు అఖిలపక్ష సమావేశం కోరితే, దానికి బదులుగా విడివిడిగా పిలిచారు. ఇది దేశాన్ని మోసం చేయడమే" అని ఖర్గే విమర్శించారు. మోదీ సర్కార్ ప్రవేశపెట్టిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. దీనితో అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ లభించక బిల్లు వీగిపోయింది. ఈ నేపథ్యంలో సదరు బిల్లుకు అనుబంధంగా ఉన్న డీలిమిటేషన్ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లుతో ముందుకు వెళ్లకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. వాస్తవానికి లోక్ సభ స్థానాల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడంతోపాటు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యాంగా ఎన్‌డీఏ సర్కార్ ఈ బిల్లును ప్రతిపాదించింది. అయితే దీని అమలును 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిగిన పునర్విభజనతో ముడిపెట్టారు.

**ఏఐఏడీఎంకే బానిసగా మారింది!**

మరోవైపు ఖర్గే ఏఐఏడీఎంకేపై కూడా విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ బీజేపీకి సైలెంట్ భాగస్వామిగా మారిందన్నారు. "మీకు బీజేపీ ముందు తలవంచని నాయకుడు కావాలి. మీకు అండగా నిలబడి పోరాడే ఎంకే స్టాలిన్ వంటి వారు కావాలి. కానీ ఈ రోజు ఏఐఏడీఎంకే తన అస్తిత్వాన్ని కోల్పోయి, మోదీకి బానిసగా మారింది. కనుక తమిళనాడు ప్రయోజనాలను ఆ పార్టీ కాపాడలేదు" అని ఖర్గే విమర్శించారు. తమిళనాడుకు అందాల్సిన నిధులు, పన్నుల వాటాను కూడా మోదీ సర్కార్ నిలిపివేస్తోందని ఖర్గే ఆరోపించారు. వేళచ్చేరి కాంగ్రెస్ అభ్యర్థి జెఎంహెచ్ ఆసన్ మౌలానా తరఫున ప్రచారం చేస్తూ, ఆయన కేంద్రంపై విమర్శలు గుప్పించారు.

**ప్రభుత్వం నిద్రపోయింది!**

మరోవైపు శాసనసభల్లో మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాని మోదీకి లేఖలు రాశారని కాంగ్రెస్ గుర్తుచేసింది. అయితే మోదీ సర్కార్ మాత్రం ఈ డిమాండ్‌పై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని, ఇప్పుడు దానిని నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టి ఆలస్యం చేస్తోందని విమర్శించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యునికేషన్స్) జైరాం రమేశ్ ట్విట్టర్ వేదికగా ఈ విషయాలను వెల్లడించారు. అప్పట్లో సోనియా గాంధీ, ప్రధాని మోదీకి రాసిన లేఖను కూడా ఆయన పోస్టు చేశారు.

# యాసంగి వరిధాన్యం సేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలి- అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ వెలుతురు ఏప్రిల్ 21:** నల్లగొండ జిల్లాలో యాసంగి వరి ధాన్యం సేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు మంత్రి నల్గొండలోని తన క్యాంపు కార్యాలయం ఇందిరా భవన్లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి పౌరసరఫరాలు, మార్కెటింగ్, డిఆర్డిఏ, రవాణా, కో-ఆపరేటివ్ తదితర శాఖల అధికారులు,రైస్ మిల్లర్లతో యాసంగి దాన్యం సేకరణ పై సమీక్ష నిర్వహించారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, అన్ని కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థాయిలో లారీలను పంపించి రాత్రి ,పగలు ధాన్యం కొనుగోలు చేసి అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరణ సేకరించాలని, రానున్న వారం ,పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆదేశించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా నీడ తాగునీరు ఏర్పాటు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, లారీలు, హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం పరిశీలించినట్లయితే నల్గొండ నియోజకవర్గంలోనే 2 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అందువల్ల నియోజకవర్గంలోని అన్ని కొనుగోలు కేంద్రాలకు వీలైనన్ని ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని ,ప్రతిరోజు 10,000 మెట్రిక్ టన్నులకు పైగా కొనుగోలు చేయాలని చెప్పారు.
ఇంకా 10 శాతం కోతలు పూర్తి కావాల్సి ఉందని, రోడ్లపై ఎవరు ధాన్యం పోయరాదని, అవసరం అయితే పాఠశాల భవనాలు, ఫంక్షన్ హాల్ లాంటి చోట కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రంలో ఒక కాంటాను అదనంగా ఉంచాలని, ఎక్కువగా ధాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి అక్కడ ఎక్కువ లారీలు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ను ఆదేశించారు.
మంగళవారం నుండే యుద్ధ ప్రాతిపదికన రాత్రి ,పగలు కొనుగోలు ప్రారంభం చేసి, ఉన్న ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు పంపించాలని ,మిల్లర్లు కూడా జాప్యం చేయకుండా వెంటనే ధాన్యాన్ని దిగుమతి చేసుకొని సహకరించాలని కోరారు. కనగల్, ధర్వేశిపురం తదితరచోట్ల ఖాళీగా ఉన్న వ్యవసాయ గోదాములలో ధాన్యం ఉంచేందుకు చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.
అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... రానున్న వారం, పది రోజుల్లో యాసంగి ధాన్యం సేకరణ పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామని, షెడ్యూల్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, జిల్లాలో 6 మిల్లులు సీజ్ చేయడం వల్ల వచ్చిన మిల్లులకే ధాన్యం ఎక్కువగా వస్తున్నదని తెలిపారు. ఏ ఎం ఆర్ పి లైనింగ్ పూర్తి కావడం వల్ల నీటి సౌకర్యం పెరిగిందని, దీంతో రైతులందరూ బత్తాయి నిమ్మ తోటలను తీసేసి ధాన్యాన్ని పండిస్తున్నారని తెలిపారు.
ఏది ఏమైనప్పటికీ రానున్న వారం,10 రోజుల్లో 90% ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామన్నారు.
తన నియోజకవర్గంతో పాటు, జిల్లాలో రహదారులు భవనాల శాఖ ద్వారా అవసరమైన అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, ఔటర్ రింగ్ రోడ్డు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేకించి పట్టణంలోని రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, హైదరాబాదులా నల్గొండ పట్టణం చుట్టూ రోడ్లను ఏర్పాటు చేస్తామని, ఎస్డిఎఫ్ నిధులతో పాటు, సిసి రోడ్లు, ఇతర పనులు నడుస్తున్నాయని, ఆయన తెలిపారు.
అలాగే అన్ని పార్కుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించామని, వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అవసరమైతే ట్యాంకర్ల ద్వారా అన్ని వార్డులకు కృష్ణ నీటిని అందజేస్తామని, అందుకు తగ్గ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఆర్టీవో లావణ్య, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# భూ వివాదాల పరిష్కారంలో సువర్ణాధ్యాయం





- కుసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్
- సర్వే(ఎల్.పి.ఎం), భూధార్ నెంబర్ల కేటాయింపు
- భూమి హక్కులకు శాశ్వత భరోసా

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:** రైతు జీవితం భూమితో ముడిపడి ఉందని ఆ భూమిపై హక్కు స్పష్టంగా ఉన్నప్పుడే అతని జీవితం భద్రంగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆ హక్కును సర్వే మ్యాప్‌తో, భూధార్ నెంబర్‌తో శాశ్వతంగా నిర్ధారించినపుడే రైతుకు ధైర్యం, కుటుంబానికి భరోసా, భవిష్యత్తుపై నమ్మకం కలుగుతుందని అన్నారు. ఈ దిశగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను సమూలంగా బలోపేతం చేస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి నారాయణపేట జిల్లా కొస్గి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లిలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అనే నిబంధనను భూభారతి చట్టంలో పొందుపరిచామని అదే విధంగా ఎవరైనా స్వచ్ఛందంగా వారి ఆస్తులకు సంబంధించిన సర్వే సర్టిఫికేట్ కు కూడా దరఖాస్తు చేసుకొని దృవీకరించుకోవచ్చన్నారు. ఇందులో భాగంగా భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ ఉండాలన్న నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నామన్నారు.
మంగళవారం నాడు ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కుసుమంచి మండలంలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ చేసి చారిత్రాత్మకమైన అడుగు వేశామని అన్నారు. సర్వేమ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ అయిన సందర్భంగా మంత్రి స్పందిస్తూ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.
కుసుమంచి మండలంలోని గట్టు సింగారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 156/ఇ/1 లోగల ఒక ఎకరా నాలుగు గుంటల భూమిని నేలకొండపల్లి మండలం ముత్తాపురం గ్రామానికి చెందిన చెందిన భాగం కిషన్‌రావు అనే రైతు అదే గ్రామానికి చెందిన కట్టా వెంకటేశ్వరరావుకు విక్రయిస్తున్న సందర్భంగా తన భూమి హద్దులతో కూడిన మ్యాప్ ను జతచేసి కూసుమంచి తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు.
దీనికి సంబంధించి ( భూ కమత పటము-1, భూధార్ నెంబర్ 795+CHDCUPJ7H0)ను తహశీల్దార్ కేటాయించడం జరిగింది. ఇదే విధానాన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేవిధంగా తమ ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తుందన్నారు.
భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ వ్యవహారాల్లో పూర్తిస్థాయి పారదర్శకతను తీసుకొచ్చిందని తెలిపారు.
ప్రతి భూమికి ఖచ్చితమైన సర్వే మ్యాప్, ప్రత్యేక భూధార్ నెంబర్ కేటాయించడం ద్వారా యాజమాన్యంపై ఎలాంటి సందేహాలకు తావు లేకుండా చేస్తోందని భూభారతి పోర్టల్ ద్వారా ఈ సేవలను ప్రజలకు సులభంగా అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. సర్వే విషయంలో పాత విధానాలకు స్వస్తి చెప్పి అధునాతన రోవర్లను వినియోగిస్తూ కచ్చితత్వంతో సర్వే పూర్తి చేయిస్తున్నామని తెలిపారు.

సంపాదకీయం..

# కాలం మీ చేతుల్లోనే.. కానీ ఈ క్షణం మాత్రమే!



నిశ్శబ్దంగా ఒక నిమిషం ఆలోచించండి. మీరు చివరిసారిగా మనసారా నవ్వింది ఎప్పుడు? చివరిసారిగా మీరు తింటున్న భోజనం రుచిని ఆస్వాదించింది ఎప్పుడు? చివరిసారిగా ఎదుటివారి మాటలను ఏకాగ్రతతో విన్నది ఎప్పుడు? ఈ ప్రశ్నలకు సమాధానం వెతుక్కోవడానికి మన మనసు గతాన్ని తవ్వుతుంది లేదా భవిష్యత్తును వెతుకుతుంది. కానీ, ఈ క్షణం గురించి మాత్రం ఆలోచించదు. గడిచిన క్షణం చరిత్ర అయింది, రాబోయే క్షణం కల మాత్రమే ఇప్పుడు జీవించడమే నిజమైన జీవితం. ఈ మాట వినడానికి ఒక సూక్తిలా అనిపించినా, ఇది మన అస్తిత్వానికి సంబంధించిన ఒక పరమ సత్యం.మనిషి జీవితంలో అత్యంత విలువైన సంపద ఏదైనా ఉంటే అది ఇప్పటి క్షణం మాత్రమే. అయితే, ఈ సత్యాన్ని అర్థం చేసుకోవడం అంత సులభమేమీ కాదు. మనం ప్రతిరోజూ గతం గురించిన పశ్చాత్తాపాలతో, భవిష్యత్తు గురించిన భయాందోళనలతో జీవిస్తూ, మన చేతిలో ఉన్న ఈ అమూల్యమైన క్షణాన్ని వృథా చేసుకుంటున్నాం. ప్రస్తుతంలో జీవించడం నిజంగా సాధ్యమా? అనే ప్రశ్న కేవలం తాత్వికమైనది మాత్రమే కాదు, ఇది మన మానసిక ఆరోగ్యానికి సంబంధించిన అత్యవసరమైన జీవన వేదం.ఒక్కసారి మన మనసు యొక్క స్వభావాన్ని నిశితంగా పరిశీలిద్దాం. మన ఆలోచనలు ఎక్కడ తిరుగుతున్నాయి? పది మంది వ్యక్తులను అడిగితే, తొమ్మిదిమంది తమ మనసు ఇక్కడ లేదని, గతంలో జరిగిన చేదు సంఘటనలలో లేదా రాబోయే ఊహాజనిత సమస్యలలో మునిగి ఉంటుందని చెప్తారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రవేత్తలు చేసిన ఆశ్చర్యకరమైన పరిశోధనల ప్రకారం, మానవ మనసు దాదాపు 47 శాతం సమయం మైండ్ వాండరింగ్ (వీఱఅస ఔఖుఅసవతీఱఅస్ర) లో గడుపుతుందని తేలింది. అంటే, మనం చేస్తున్న పనిలో లేక ఉన్న చోట సగానికి పైగా సమయం మన మనసు మాత్రం ఉండటం లేదు! మనం ఆఫీసులో ఉంటే ఇల్లు గుర్తొస్తుంది, ఇంట్లో ఉంటే ఆఫీసు టెన్షన్లు వెంటాడుతుంటాయి. ఈ గందరగోళమే మన అశాంతికి మూలకారణం. గతం అనేది ఒక వింతైన లోకం. అది ఒక అందమైన జైలు లాంటిది. అందులో ఆనందకరమైన జ్ఞాపకాలు ఉంటాయి, బాధాకరమైన గాయాలు ఉంటాయి. కానీ అవన్నీ నిన్నటి నీటిలో నిలబడ్డ ప్రతిబింబాలు మాత్రమే. గత విజయాలను స్మరించుకోవడం స్ఫూర్తిదాయకమే కావచ్చు, కానీ గతంలోనే తిష్ట వేసి నిలబడిపోవడం మనల్ని పురోగతి నుండి దూరం చేస్తుంది. ఒక గొప్ప నది ప్రవాహం ఎప్పుడూ వెనక్కి తిరిగి పోదు అలాగే జీవితం కూడా ఎప్పుడూ ముందుకే సాగాలి. గతం నుండి నేర్చుకోండి, కానీ అందులో నివసించకండి ఇది ప్రపంచంలోని ప్రతి జ్ఞాని బోధించిన సారం. లగతపు తప్పులు మనకు పాఠాలు నేర్పిస్తాయి, కానీ ఆ తప్పుల తాలూకు నేరభావం (Guilt) మనల్ని సంకెళ్ళ వేసి బంధిస్తుంది. గతాన్ని వదిలివేయడం అంటే దాన్ని మర్చిపోవడం కాదు, దాని భారాన్ని మోయడం ఆపివేసి ప్రస్తుత ప్రవాహంలోకి దూకడం. మనలో చాలా మంది భవిష్యత్తు గురించి అనవసరమైన ఆందోళన చెందుతుంటారు. రేపు ఏమవుతుందో? ,పదేళ్ళ తర్వాత నా పరిస్థితి ఏమిటి?,పిల్లల భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? ఇలాంటి ప్రశ్నలు మనల్ని రాత్రిపూట నిద్రపోకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భవిష్యత్తు గురించి ప్రణాళిక (Planning) వేసుకోవడం విజ్ఞత, కానీ ఆ ఆందోళనలో పడి ఈ క్షణాన్ని చంపేయడం మూర్ఖత్వం. భవిష్యత్తు అనేది ఎక్కడో ఆకాశంలో ఉండదు,అది మన ప్రస్తుత చర్యల యొక్క పొడిగింపు మాత్రమే. ఈ క్షణాన్ని మనం ఎంత నిండుగా, ఎంత నిబద్ధతతో గడుపుతామో, మన భవిష్యత్తు అంత అద్భుతంగా రూపుదిద్దుకుంటుంది. భవిష్యత్తు అనేది ఒక కల అయితే, ఆ కలను సాకారం చేసే పునాది మాత్రం ఈ వర్తమానమే. ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే, ఫోన్ చేతిలోకి తీసుకోకముందే, ఒక ఐదు నిమిషాలు ప్రశాంతంగా కూర్చుని మీ శ్వాసపై దృష్టి పెట్టండి. గాలి లోపలికి వెళ్తున్నప్పుడు, బయటకు వస్తున్నప్పుడు ఆ స్పర్శను గమనించండి. ఈ అతి సామాన్యమైన అభ్యాసం మిమ్మల్ని అనంతమైన ఆలోచనల నుండి లాగి ఇప్పటి క్షణంలోకి నిలబెడుతుంది. ఇదే మైండ్‌ఫుల్‌నెస్ అనే మహా విద్యకు మొదటి మెట్టు.బౌద్ధ తత్వశాస్త్రంలో అనిత్య అనే ఒక గొప్ప భావన ఉంది. అంటే ఏదీ శాశ్వతం కాదు, అన్నీ నిరంతరం మారిపోయేవే అని దీని అర్థం. ఈ సత్యాన్ని హృదయపూర్వకంగా అంగీకరించినప్పుడు, మనం ప్రతి క్షణాన్ని ఒక అరుదైన పవిత్రమైన వస్తువులా చూడటం మొదలుపెడతాము. భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ బోధించిన నిష్కామ కర్మ కూడా ఇదే సూత్రాన్ని ప్రతిబింబిస్తుంది. ఫలితంపై ఆశ పెట్టకుండా, ప్రస్తుతం చేస్తున్న పనిలో పూర్తిగా నిమగ్నమవ్వడం. ఈ స్థితిని ఆధునిక మనోవైజ్ఞానికులు 'ఫ్లో స్టేట్' (Flow State) అని పిలుస్తారు. ఈ స్థితిలో ఉన్నప్పుడు మనిషి కాలం తెలియని ఒక పారవశ్యంలో మునిగిపోతాడు. నిజమైన ఉనికి అంటే ఏమిటి? ఉదాహరణకు, మీరు మీ ఆత్మీయులతో మాట్లాడుతున్నప్పుడు, మీ చేతులు ఫోన్ నోటిఫికేషన్లను తడుముతున్నా లేదా మీ మనసు రేపటి మీటింగ్ గురించి ఆలోచిస్తున్నా, ఆ సంభాషణ అక్కడ జరగనట్టే లెక్క. మీరు శారీరకంగా అక్కడ ఉన్నా, మానసికంగా లేకపోవడం వల్ల ఆ బంధంలో జీవం ఉండదు. ప్రస్తుత క్షణంలో ఉండటం అంటే ఏ పని చేసినా, ఏ వ్యక్తితో ఉన్నా, మనసును అక్కడే లగ్నం చేయడం.నేటి ఆధునిక వైద్య శాస్త్రం కూడా ఈ తాత్విక సత్యాన్ని వేల కోట్లు ఖర్చు పెట్టి చేసిన పరిశోధనల ద్వారా ధృవీకరిస్తోంది. నిరంతరం ప్రస్తుతంలో ఉండే వ్యక్తులలో రక్తపోటు క్రమబద్ధంగా ఉంటుందని, నిద్ర నాణ్యత అద్భుతంగా మెరుగుపడుతుందని, మానసిక ఒత్తిడి (కొతీవం) దరిచేరదని పరిశోధనలు నిరూపించాయి.హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధకులు తమ అధ్యయనంలో ఒక ఆసక్తికరమైన విషయాన్ని కనుగొన్నారు. మైండ్‌ఫుల్‌నెస్ ధ్యానం క్రమం తప్పకుండా చేసే వారి మెదడులో 'అమిగ్దాలా' (భయం, ఆందోళనలను నియంత్రించే భాగం) యొక్క పరిమాణం తగ్గుతుంది. తద్వారా వారు జీవితంలోని సంక్షోభాలను కూడా ఎంతో స్థితప్రజ్ఞతతో ఎదుర్కోగలుగుతారు. అంటే, వర్తమానంలో జీవించడం అనేది కేవలం మనసుకు మాత్రమే కాదు, మెదడు నిర్మాణానికి కూడా మేలు చేస్తుంది. ప్రసిద్ధ ఆధ్యాత్మిక వేత్త ఎక్‌హార్ట్ టోలే తన ప్రఖ్యాత గ్రంథం 'ది పవర్ ఆఫ్ నౌ' (The Power of Now) లో ఒక విప్లవాత్మకమైన మాట చెప్పారు. మనిషి జీవితంలో ఎన్ని సమస్యలు ఉన్నా, అవన్నీ గతం లేదా భవిష్యత్తుకు సంబంధించినవే. ఈ క్షణంలో నిజంగా చూస్తే, ఏ సమస్యా ఉండదు కేవలం ఒక పరిస్థితి మాత్రమే ఉంటుంది.మరియు ఆ పరిస్థితిని మనం ఈ క్షణంలో మాత్రమే పరిష్కరించగలం. రేపటి సమస్యను ఈరోజు పరిష్కరించలేం, నిన్నటి తప్పును ఈరోజు సరిదిద్దలేం, చేయగలిగిందల్లా ఈ క్షణంలో సరైన అడుగు వేయడం మాత్రమే. ప్రస్తుతంలో జీవించడం అనేది కేవలం హిమాలయాల్లోని ధ్యాన కేంద్రాలకో, ఆశ్రమాలకో పరిమితమైన రహస్యం కాదు. ఇది మన వంటింట్లో, మన ఆఫీసు గదిలో, ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర కూడా సాధ్యమే. టీవీ చూడటం లేదా ఫోన్ స్క్రోల్ చేయడం మానేసి, ఆ ఆహారం రంగును, వాసనను, రుచిని పూర్తిగా ఆస్వాదించండి. వేగంగా ఎక్కడికో వెళ్ళిపోవాలనే ఆత్రుత పక్కన పెట్టి, భూమికి మీ పాదాలకు తగిలే స్పర్శను గమనించండి. వారి అమాయకమైన నవ్వుల్లో మిమ్మల్ని మీరు మర్చిపోండి.ఒక్క నిమిషం ఆగి, మీ చుట్టూ ఉన్న శబ్దాలను వినండి. కిటికీలోంచి వచ్చే గాలిని స్పృశించండి. ఇవన్నీ మిమ్మల్ని వర్తమానంలోకి లాక్కొచ్చే లంగర్లు. మన తెలుగు సంస్కృతిలో ఈపాటి అనే ఒక అందమైన పదం ఉంది. అంటే ఇప్పటికి, ఈ సమయానికి అని అర్థం. మన పెద్దలు ఈపాటికి బాగుండాలి అని ఆశీర్వదించేవారు. అంటే అర్థం, భవిష్యత్తులో ఎప్పుడో కాదు, ఇప్పుడే క్షేమంగా ఉండు అని! మన పూర్వీకులు అనుభవించు జీవితాన్ని, అనుకోకు పాతదానిని అని ఎంతో సహజంగా నేర్పించారు.ప్రస్తుతంలో జీవించడం సాధ్యమా? అంటే సమాధానం నిస్సందేహంగా అవును అనే. ఇది మన శ్రేయస్సుకు అత్యంత అవసరమైన మార్గం. ఇందుకోసం మనం కొత్తగా నేర్చుకోవాల్సింది ఏమీ లేదు, కేవలం మర్చిపోయిన సహజత్వాన్ని మళ్ళీ గుర్తు తెచ్చుకోవాలి. ప్రతి శ్వాస ఒక కొత్త అవకాశం. ప్రతి క్షణం ఒక కొత్త జన్మ. గతం మనకు పాఠాలు నేర్పే గురువు, భవిష్యత్తు మనం చేరుకోవాల్సిన లక్ష్యం, కానీ ప్రస్తుతం అది మన నివాసం, మన ఆత్మ సేద తీరే గూడు.జీవితం అనేది ఒక నిరంతర ప్రవాహం. దాన్ని మనం ఆపలేం, దాచిపెట్టుకోలేం. ఆ ప్రవాహంలో పూర్తిగా లీనమైపోవడమే ఇక్కడ, ఇప్పుడు, ఈ క్షణంలో మన కళ్ళ ముందున్న అందాన్ని కళ్లతో తాకడమే అది నిజమైన జీవన కళ. ఒక్కసారి ఈ వ్యాసం చదవడం పూర్తయ్యాక, దీర్ఘంగా ఒక శ్వాస తీసుకోండి. ఈ క్షణంలో మీ మనసు ఎక్కడ ఉందో గమనించండి. అది ఇక్కడ ఉంటే మీరు ఇప్పటికే ఒక కొత్త జీవితాన్ని ప్రారంభించినట్లే! గుర్తుంచుకోండి. నిన్నటి బాధలు నిష్క్రమించాయి, రేపటి విజయాలు ఇంకా రాలేదు.

- మీ చేతిలో ఉన్నది కేవలం ఈ క్షణమే..
దీన్ని ప్రేమించండి, దీన్ని జీవించండి!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# రేవంత్ రెడ్డి రాహువు... కేసీఆర్ కేతువు

- ఇద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను చంపుకుతింటున్నారు
- కాళేశ్వరం స్కాంలో కేసీఆర్‌ను కాపాడుతోంది రేవంత్ రెడ్డే
- రూ.9 వేల కోట్లపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాశారు
- లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదు
- తేజస్వీ వ్యాఖ్యలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వక్రీకరించాయి
- తెలంగాణ ఉద్యమకారులను తేజస్వీ దేశభక్తులతో పోల్చారు
- కసీఆర్, రేవంత్ రెడ్డిలపై నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ రేకుర్తిలో చెరువు పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి
- కరీంనగర్ లో ఇకపై గల్లీగల్లీలో రోడ్లు నిర్మిస్తామని ప్రకటించిన బండి సంజయ్
- అందరి సహకారంతో కరీంనగర్ రూపురేఖలు మార్చి అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వెల్లడి









**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 21:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహువు అయితే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేతువు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. నువ్వు చావాలంటే నువ్వు చావాలంటూ ఒకరికొకరు పైకి తిట్టుకుంటూ ఇద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను చంపుకుతింటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంసహా కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతిని కప్పిపుచ్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని గత ఎన్నికల్లో చెప్పిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రూ.9 వేల కోట్లకే పరిమితమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ నిర్మాణాలపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాయడమే ఇందుకు నిదర్శనమన్నారు. కేసీఆర్ అవినీతి బయటపడాలంటే రూ.లక్ష కోట్ల కాళేశ్వరం నిర్మాణంపై విచారణ జరపాల్సి ఉందన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం కేసీఆర్ ను కాపాడాలనే ఉద్దేశంతోనే డిజైన్ లోపాలతో నిర్మించిన మేడగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలపై మాత్రమే సీబీఐ విచారణ కోరుతున్నారని చెప్పారు. రేవంత్ కు దమ్ముంటే లక్ష కోట్ల రూపాయల కాళేశ్వరం అవినీతిపై విచారణ కోరుతూ సీబీఐకి లేఖ రాయాలని సవాల్ విసిరారు.

మంగళవారం రోజున కరీంనగర్ లోని రేకుర్తి చెరువు సుందరీకరణ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు గుగ్గిళ్ల రమేశ్, బోయినపల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి తదితరులతో మీడియాతో రేవంత్ రెడ్డి, కేసీఆర్ లపై నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే...

కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అమ్రుత్ 2 పథకంలో భాగంగా 3 చెరువుల పునరుజ్జీవం కోసం 5 కోట్ల 82 లక్షల రూపాయల నిధులను కేంద్రం మంజూరు చేసింది. అందులో భాగంగా 1 కోటి 98 లక్షల రూపాయలతో ఈరోజు రేకుర్తి చెరువు పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. డ్రైనేజీ నీరు చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు రేకుర్తి చెరువును అందంగా తీర్చిదిద్ది కరీంనగర్ ప్రజలు కుటుంబాలతో కలిసి వచ్చి సేద తీరేలా మినీ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా. దీంతోపాటు కరీంనగర్ గల్లీలోని రోడ్లను నిర్మించాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ లో గుంతలు పడ్డ అన్ని గల్లీల్లో రోడ్లను నిర్మిస్తాం. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒకరినొకరు తిట్టుకుంటున్నారు. నువ్వు చావాలని ఒకరు, నేను చావాలని కోరుకుంటావా? అని ఇంకొకరు చావుల గురించి మాట్లాడుకుంటున్నారు. నిజానికి తెలంగాణకు పట్టిన శని కేసీఆర్, రేవంత్ రెడ్డి. వీళ్లిద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను సంపుకుతింటున్నారు.

నిజం చెప్పాలంటే కేసీఆర్, రేవంత్ రెడ్డి రాహు కేతువులు. పురాణంలో అమ్రుత మథనం సమయంలో స్వర్భణుడు అనే రాక్షసుడు దేవత వేషం వేసుకుని అమ్రుతం దొంగిలించాలని చూస్తే విష్ణువు వచ్చి అతని తల నరికేస్తారు. ఆ తల కేసీఆర్, మొండెం రేవంత్ రెడ్డి. ఇద్దరూ కలిసి డ్రామాలు చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు. కాళేశ్వరం విషయంలో లక్ష కోట్ల రూపాయల స్కాం జరిగిందని గత ఎన్నికల్లో పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డి ... సీఎం అయ్యాక అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీ అక్రమాలపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాశారు. నిజానికి వాటి విలువ రూ.9 వేల కోట్లు మాత్రమే. డిజైన్ లోపాలవల్లే ఆయా బ్యారేజీలు డ్యామేజీ అయ్యాయని అందరికీ తెలుసు. అయినా లక్ష కోట్ల ధనం వృధాపైనా, అవినీతిపైన సీబీఐ విచారణ జరపాలని ఎందుకు కోరడం లేదు? కేసీఆర్ కుటుంబాన్ని కాపాడటానికే రేవంత్ రెడ్డి చాలా తెలివిగా 9 వేల కోట్లపైనే విచారణ జరపాలని సీబీఐ లేఖ రాస్తున్నారు. మోటార్ల కొనుగోలులోనే పెద్ద అవినీతి చేశారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి వ్యవహారంపై కాళేశ్వరం విషయంలో వీళ్లు ఆడుతున్న డ్రామాలపై తెలంగాణ ప్రజలకు త్వరలోనే లేఖ రాస్తాం.

జీవన్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద విధానాలను పాటిస్తోంది. జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవడం ఇష్టం లేక అలిగి ఢిల్లీ పోయారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వాళ్లే బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు కోసం పోయారని అంటున్నారు. అన్నీ అబద్దాలే. బీఆర్ఎస్ తో బీజేపీ పొత్తే ఉండదు. బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ దే. భవిష్యత్తులో జరిగేది కూడా అదే. బీజేపీ ఎన్నడూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలొస్తే బీజేపీ గెలుస్తది. తన సీటు ఖాళీ అవుతుందనే భయంతోనే రేవంత్ రెడ్డి ఏకంగా రాహుల్ గాంధీ సీటుకు ఎసరు పెట్టారు.

తెలంగాణలో బీజేపీ గెలిచే అవకాశాల్లేవని జీవన్ రెడ్డి అన్నంత మాత్రాన నిజం కాబోదు. ఆ మాటకొస్తే నిజామాబాద్ లో ఎవరు గెలిచారు. తెలంగాణలో 8 ఎంపీ సీట్లు గెలుచుకుంది. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వక్రీకరించాయి. తెలంగాణ ఉద్యమకారులను దేశ భక్తులతో పోల్చారని తేజస్వీ నాతో చెప్పారు. దేశ విభజన సమయంలో కాంగ్రెస్, బ్రిటీషర్ల విధానాల వల్ల లక్షలాది మంది చనిపోయారు. తెలంగాణ విషయంలోనూ కాంగ్రెస్ చేసిన తప్పిదాల వల్ల 1400 మంది బలిదానమయ్యారని తేజస్వీ చెప్పారు. ఈ విషయాన్ని వక్రీకరించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. నిజానికి పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీలే తెలంగాణ బిల్లును వ్యతిరేకిస్తే... అడ్డుకుని తెలంగాణ బిల్లును ఆమోదించి సుష్మాస్వరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీలే కదా. ఆనాడు సోనియాగాంధీని బలిదేవత అని రేవంత్ రెడ్డే చెప్పారు కదా. అట్లాంటి వ్యక్తి కేబినెట్ లో మంత్రులుగా ఉన్న వాళ్లు బీజేపీని విమర్శించడం హాస్యాస్పదం.

## వడ్డెర సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ





**నల్లగొండ వెలుతురు ఏప్రిల్ 21:** వడ్డెర కులస్తులు కష్టానికి మారుపేరని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర ఎంతో గొప్పదని రాష్ట్ర రోడ్డు భవనాల మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఎమ్మెన్నార్ గార్డెన్ లో అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు. ముఖ్య అతిధి గా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెరుల అభివృద్ధికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే నామినేటెడ్ పదవుల్లో వడ్డెర కులానికి ప్రాధాన్యం కల్పిస్తూ, కనీసం ఒకరికి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రితో మాట్లాడి ఇప్పిస్తానని తెలిపారు. అలాగే వడ్డెర సంఘ భవన నిర్మాణానికి త్వరలోనే సహాయ సహకారాలు అందించి నిర్మాణం పూర్తి చేసేలా చూస్తామని పేర్కొన్నారు. వడ్డెర కులస్తులు సంప్రదాయంగా బావులు తవ్వడం, రహదారులు, భవనాలు నిర్మించడం వంటి పనుల్లో నైపుణ్యం కలిగి చిన్న కాంట్రాక్టర్లుగా ఎదుగుతున్నారని ప్రశంసించారు. ఈమధ్య సచివాలయంలో నా దగ్గరికి కొంతమంది వడ్డెర సోదరులు సుమారు రూ.140 కోట్ల బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారిని ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి బిల్లులు మంజూరు చేయించినట్లు తెలిపారు. తన ఎస్‌డిఎఫ్ నిధులతో వడ్డెర సంఘానికి భవనం నిర్మించేందుకు సహాయం చేస్తానని, రాజకీయంగా కూడా వడ్డెర యువతను ప్రోత్సహించి ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం వడ్డెర కులానికి ఎమ్మెల్యే ప్రాతినిధ్యం లేకపోవడంతో, వచ్చే ఎన్నికల నాటికి వారికి తగిన స్థానం కల్పించాలని ముఖ్యమంత్రికి వివరిస్తానని చెప్పారు. వడ్డెర కుల అభివృద్ధిలో తన పాత్ర ఎల్లప్పుడూ ఉంటుందని, ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. అందరూ ఐక్యంగా, కలిసిమెలిసి ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు మొత్తంగా వడ్డెర కులస్తుల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తామని నాయకుడు స్పష్టం చేశారు. ఈ సభలో. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కర్ణాటక ఇమ్మిడి సిద్ధ రామేశ్వర్ గురువు. చైల్డ్ వెల్ఫేర్ మెంబర్ దమ్మాయి ఎంబీసీ చైర్మన్ జైపాల్. మాజీ చైర్మన్ మున్సిపల్ బుర్రి శ్రీనివాసరెడ్డి మాజీ జెడ్పి టి సి గుమ్మల మోహన్ రెడ్డి నాగరత్నం రాజు. కార్పొరేటర్ నాగరాజు కార్పొరేటర్ నాగరత్నం ఝాన్సీ గుంజ శీను గుంజ రేణుక మాజీ జెడ్పిటిసి సరిత. తదితరులు పాల్గొన్నారు

## మరోమారు శాంతి చర్చలకు యూఎస్, ఇరాన్- డీల్ కుదరకుంటే బాంబులు వేస్తామన్న ట్రంప్



పశ్చిమాసియా ఉద్రిక్తతలు తగ్గించేందుకుగాను, మరో రౌండ్ శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా, ఇరాన్ సిగ్నల్ ఇచ్చాయని ఇద్దరు రీజినల్ అధికారులు మంగళవారం తెలిపారు. పాక్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా జరిగిన మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో, తాజా వార్త రావడం గమనార్హం. అయితే ఈ చర్చల సమయం, తేదీకి సంబంధించి అటు అమెరికా కానీ, ఇటు ఇరాన్ కానీ ధ్రువీకరించలేదు. పైగా తమదేశాధికారులు ఎవరూ పాకిస్థాన్ చేరుకోలేదని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ పేర్కొంది. కాగా, పాకిస్థాన్ నేతృత్వంలోని మధ్యవర్తులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ ఖలీబాఫ్ తమ బృందాలతో కలిసి బుధవారం తెల్లవారు జామునే ఇస్లామాబాద్ చేరుకుంటారని సదరు అధికారులు తెలిపారు. అయితే మీడియాతో మాట్లాడే అధికారం లేకపోవడంతో, ఆ అధికారులు తమ పేర్లను వెల్లడించలేదు. వాస్తవానికి ఏప్రిల్ 8న ప్రారంభమైన కాల్పుల విరమణ ఒప్పందం ఈ బుధవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజా చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**బాంబులు వేస్తాం!..** ఏదిఏమైనప్పటికీ శాంతి చర్చల విషయంలో ఇరుదేశాలు తమ పంతాన్ని వీడడం లేదు. ఒకవేళ నిర్ణీత గడువులోగా ఒప్పందం కుదరకపోతే బాంబు దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. "నిజానికి నేను బాంబు దాడులో జరుగుతాయని ఆశిస్తున్నాను. ఇలాంటి కఠినమైన ధోరణితోనే చర్చలకు వెళ్లడం సరైనదని నేను భావిస్తున్నాను. మేమంతా సిద్ధంగా ఉన్నాం. మా సైన్యం దాడులు చేయడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తోంది" అని ట్రంప్ అన్నారు. ఒకవేళ తదుపరి రౌండ్ చర్చల్లో పురోగతి కనిపిస్తే కాల్పుల విరమణ గడువును పొడిగిస్తారా? అని విలేకరులు అడగగా, "నాకు అది ఇష్టం లేదు. మన దగ్గర అంత సమయం కూడా లేదు. ఇరాన్‌కు ఒక అవకాశం ఉంది. వారు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి" అని ట్రంప్ తేల్చి చెప్పారు. అయితే ట్రంప్ బెదిరింపులకు కౌంటర్‌గా, తమ వద్ద ఇంకా బయట పెట్టని కొత్త ఎత్తుగడలు ఎన్నో ఉన్నాయని ఇరాన్ పేర్కొనడం గమనార్హం.

**ఇరాన్‌కు ప్రాతినిధ్యం వహించేది ఎవరో? ..** ఇరాన్‌తో చర్చలకు అమెరికా తరఫున జేడీ వాన్స్ ప్రాతినిధ్యం వహిస్తారని ఇప్పటికే వైట్‌హౌస్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం ఇప్పటి వరకు తమ ప్రతినిధి ఎ వరో స్పష్టం చేయలేదు.

**హార్మూజ్ జలసంధి సంగతేంటి?..** పశ్చిమాసియా ఉద్రిక్తల సమయంలో హార్మూజ్ జలసంధిపై ఇరాన్ పట్టు సాధించింది. అందుకే ఇరాన్ హార్మూజ్‌పై పట్టును సడలించేలా ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించింది. ప్రపంచంలోని 20 శాతం ముడి చమురు, సహజ వాయువు ఈ జలసంధి ద్వారానే రవాణా అవుతుంది. కానీ దీనిపై ఇప్పుడు ఇరాన్ నియంత్రణ ఉండడంతో వారి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వాస్తవానికి యుద్ధానికి ముందు ఈ జలసంధి అంతర్జాతీయ షిప్పింగ్‌కు పూర్తిగా అందుబాటులో ఉండేది. మళ్లీ అదే పరిస్థితి రావాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు.

**మొదటి రౌండ్ చర్చలు విఫలమైంది అందుకే!..** యూఎస్-ఇరాన్ మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలం కావడానికి ప్రధాన కారణం- ఇరాన్ అణు కార్యక్రమం, ప్రాంతీయ ప్రాక్సీ గ్రూపులు, హార్మూజ్ జలసంధి అంశాలపై ఏకాభిప్రాయం రాకపోవడమే. అమెరికా తమపై బెదిరింపులకు దిగడాన్ని సహించమని, బెదిరింపుల నీడలో తాము చర్చలకు అంగీకరించమని ఖలీబాఫ్ ఇంతకు ముందే స్పష్టం చేశారు.

**పాక్ ఆశాభావం..** మరోవైపు అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల కోసం టెహ్రాన్ తన ప్రతినిధుల బృందాన్ని పంపుతుందని పాకిస్థాన్ అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఇస్లామాబాద్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. వేల సంఖ్యలో సిబ్బందిని మోహరించి, విమానాశ్రయ మార్గాల్లో గస్తీని పెంచారు. ఏప్రిల్ 11, 12 తేదీల్లో జరిగిన మొదటి రౌండ్ సమావేశాల కంటే, ఈసారి భద్రతా ఏర్పాట్లు మరింత కఠినంగా ఏర్పాటు చేశారు. ఒక వేళ చర్చలు సఫలమైతే, యూఎస్-ఇరాన్ అగ్రనేతలు ఒప్పందంపై సంతకాలు చేయడానికి ఇస్లామాబాద్ వచ్చే అవకాశం ఉందని భద్రతా విశ్లేషకుడు సయ్యద్ మొహమ్మద్ అలీ అభిప్రాయపడ్డారు.

# సీజ్ అంటే 'డీల్'

# కుదుర్చుకోవడమేనా?

**కూకట్ పల్లి టౌన్ ప్లానింగ్**
**అధికారుల 'కాసుల' కక్కుర్తి!**
**సీల్ వేసిన భవనంలో యథేచ్ఛగా పనులు..**
**మామూళ్ల మత్తులో డీసీ, సిటీ ప్లానర్!**
**లిటౌన్ ప్లానింగ్ మధు 'ముడుపుల' భాగోతం..**
**సస్పెండ్ చేయకుంటే ఏసీబీకి పట్టించడం**
**ఖాయం! సామాజిక కార్యకర్తలు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 వెలుతురు:** కూకట్ పల్లి జోన్ సర్కిల్ 51 లో చట్టం చచ్చిపోయిందా?.. అధికారులు అక్రమార్కులకు అమ్ముడుపోయారు! సమత నగర్, కోనసీమ రుచులు హోటల్ ఎదురుగా వెలుస్తున్న అక్రమ కట్టడం విషయంలో డిప్యూటీ కమిషనర్, సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ మధు ప్రదర్శిస్తున్న తీరు 'నిర్లజ్జ'కు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రజల కళ్లు కప్పడానికి భవనాన్ని సీజ్ చేసినట్లు నాటకమాడి, తెరవెనుక 'భారీ డీల్' కుదిరిన వెంటనే నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై స్థానికులు నిప్పులు చెరుగుతున్నారు.

**సీల్ వేయడం 'కలెక్షన్' కోసమేనా?**

గతంలో ఈ భవనం నిబంధనలకు విరుద్ధంగా ఉందని అధికారులు హడావుడిగా సీజ్ చేశారు. కానీ అది అక్రమాలను అరికట్టడానికి కాదు.. కేవలం అక్రమార్కులను బెదిరించి 'నజరానాలు' వసూలు చేయడానికేనని ఇప్పుడు స్పష్టమవుతోంది. సీజ్ చేసిన భవనంలో ఇప్పుడు పనులు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ మధు కనుసన్నల్లోనే ఈ తతంగం అంతా నడుస్తోందని, ముడుపుల విందు ఆరగించిన తర్వాతే అధికారుల కళ్లకు గంతలు పడ్డాయని ఆరోపణలు వస్తున్నాయి.

**డిప్యూటీ కమిషనర్, సిటీ ప్లానర్ల మౌనంపై.. అర్థమేంటి?**

వార్తా కథనాలు వస్తున్నా, సామాజిక కార్యకర్తలు ఆధారాలతో నిలదీస్తున్నా డీసీ, సిటీ ప్లానర్ ఎందుకు మౌనం వహిస్తున్నారు? వారి వాటా వారికి అందిందనేనా ఈ మొద్దు నిద్ర? సీజ్ చేసిన భవనంలో ఒక్క అడుగు కూడా పడకూడదు.. కానీ ఇక్కడ ఏకంగా ఫినిషింగ్ పనులు జరుగుతుంటే ఈ ఉన్నతాధికారులు ఆఫీసుల్లో కూర్చుని ఏం చేస్తున్నారు? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల సహకారం లేకుండా సీల్ తీసి పనులు చేయడం సాధ్యమేనా?

**టౌన్ ప్లానింగ్ మధు పై వేటు పడాల్సిందే!**

టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన మధును వెంటనే సస్పెండ్ చేయాలి. సీజ్ చేసిన బిల్డింగ్‌లో పనులు చేయిస్తూ కోర్టు ఆదేశాలను, ప్రభుత్వ నిబంధనలను బూట్ల కింద తొక్కేస్తున్న ఇలాంటి అధికారులపై విజిలెన్స్ విచారణ జరిపించాలి. మధు ఆస్తులపై ఏసీబీ దాడులు జరిపితే కూకట్ పల్లిలో సాగుతున్న అక్రమ కట్టడాల 'ముడుపుల' చిట్టా బయటపడుతుందని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

**హైడ్రా దృష్టి సారించాలి!**



సామాన్యుల నిర్మాణాలను కూల్చే విషయంలో ప్రతాపం చూపే హైడ్రా అధికారులు, సర్కిల్ 51 అధికారుల ఈ 'డీల్' పాలిటిక్స్‌పై ఎందుకు దృష్టి పెట్టడం లేదు? ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే నిర్మాణాన్ని నిలిపివేసి, అక్రమ కట్టడాన్ని నేలమట్టం చేయాలి. అక్రమార్కులతో చేతులు కలిపిన టౌన్ ప్లానింగ్ మధు, సిటీ ప్లానర్, డీసీ లపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవినీతి అధికారుల భరతం పట్టకపోతే, కూకట్ పల్లి జోన్ మొత్తం కబ్జాదారులమయంగా మారుతుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.




# "అజాగ్రత్త ఇసుక రవాణా ప్రాణాలపై ముప్పు

**నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తప్పవు"**

**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 21 :** ఇటీవలి కాలంలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణాలో జరుగుతున్న అజాగ్రత్తలు తీవ్ర ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా ఇసుకను లోడ్ చేసిన తర్వాత సరైన రీతిలో కప్పకుండా తరలించడం వల్ల రోడ్డుపై ఇసుక చెల్లాచెదురవుతోంది. దీనివల్ల ద్విచక్ర వాహనదారులు స్కిడ్ అయి ప్రమాదాలకు గురయ్యే సంఘటనలు పెరుగుతున్నాయి. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసినప్పటికీ, కొన్ని ట్రాక్టర్ యజమానులు మరియు డ్రైవర్లు వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా



వ్యవహరిస్తున్నారు. సరైన అనుమతులు లేకుండా, వే బిల్లులు లేకుండా ఇసుక రవాణా చేయడం కూడా చట్టవిరుద్ధం. ఈ విధమైన చర్యలు కేవలం ప్రమాదాలకు కారణం కాకుండా, చట్టపరమైన సమస్యలకు కూడా దారితీస్తాయి. రవాణా సమయంలో ఇసుకను తప్పనిసరిగా సురక్షితంగా కవర్ చేయాలి. లేదంటే రోడ్డుపై పడే ఇసుక వాహనాల నియంత్రణ కోల్పోయేలా చేస్తుంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇది మరింత ప్రమాదకరంగా మారుతోంది. అధికారులు ఇప్పటికే ఇటువంటి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు, వాహనాల స్వాధీనం వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఇసుక రవాణా చేసే వారు తప్పనిసరిగా అనుమతులు, వే బిల్లులు కలిగి ఉండి, లోడ్‌ను సురక్షితంగా కప్పి తరలించాలి.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కర్నె అరవింద్ దశదినకర్మ కార్యక్రమం పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 21:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బొంగులూరు వైయస్సార్ గార్డెన్ లోజరిగిన తెలంగాణ రాష్ట్ర ఉద్య మకారుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ కర్నెప్రభాకర్ సోదరుడి కుమారు డు కర్నె అరవింద్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని స్థానిక బి అర్ ఎస్ పార్టీ నాయకులతో కలి సి అరవింద్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రి తన్నీరుహరీష్ రావు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ యువనాయకుడు అరవింద్ చేసిన సేవలు ఉద్యమాలు మరువలేనివి అన్నారు అ రవింద్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అనిఅన్నారు ఈకార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి బి అర్ ఎస్ పార్టీ భువన గిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామమల్లేష్ రాష్ట్రనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఇబ్ర హీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి రంగారెడ్డి



జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మ న్ సత్తు వెంకటరమణారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలోని ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్ర తినిధులు బిఆర్ఎస్ మండలల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై వారి చి త్రపటానికి ఘన నివాళులర్పించారు



**రోడ్డుపై పడిపోవడంతో రాకపోకలకు**
**అంతరాయం**
**తొలగించాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి**
**చేసిన పురేందర్ రెడ్డి**

## గాలి వానకు విరిగిన చెట్టు కొమ్మలు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 వెలుతురు:** ఆదివారం కురిసిన భారీ వర్షం, ఈదురు గాలుల ప్రభావంతో వివేకానంద నగర్ డివిజన్ లోని రామకృష్ణ వీధిలో చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుపై పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి వెల్లడించారు. గాలి, వర్షం కారణంగా చెట్టు కొమ్మలు విరిగి రహదారిపై అడ్డంగా పడిపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితిని గమనించిన అసోసియేషన్ కమిటీ సభ్యుడు వి శ్రీనివాసరావు తక్షణ చర్యలు తీసుకుని రోడ్డుపై ఉన్న చెట్టు కొమ్మలను తొలగించి పక్కకు కుప్పలుగా ఏర్పాటు చేశారు. అయితే, పూర్తిస్థాయిలో చెట్టు అవశేషాలను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు కోరుతున్నారు. రహదారిపై నిల్వ ఉన్న చెట్టు కొమ్మలు ప్రమాదానికి



దారితీసే అవకాశం ఉన్నందున వాటిని త్వరితగతిన తొలగించాలని అధ్యక్షుడు జనంపల్లి పురందర్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## దాద్ పల్లి గ్రామంలో చలివేంద్రం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ నేనావత్ శాంతి రాజు నాయక్




**మంచాల వెలుతురు ఏప్రిల్ 21:** మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేసవికాలం దృష్టిలో పెట్టు కొని బస్టాండ్ ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రణాళికలో భా గంగా చలివేంద్రం ఏర్పాటుచేసి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ నేనావత్ శాంతి రాజు నాయక్ మ రియు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధిహామీ కూలీలకు మంచినీటి వ సతి టెంటు ఏర్పాటు చేశారు కార్యక్రమంలో మంచాల మండలం మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెం కటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ నర్సింగ్ అనిత వెంకటేష్ గౌడ్ ఉపసర్పంచ్ కావేటి న ర్సింగ్ రావు వార్డు సభ్యులు లక్ష్మణ్ నేనావత్ పార్వతి సునీత జాటోత్ రమేష్ హిరా గ్రామ ప్రజ లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బైరుని చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 21:** బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బైరుని చెరువులో ఒక (పురుషుడి) గుర్తుతెలియని మృతదేహం తేలుతూ లభ్యమైంది. మంగళవారం ఉదయం 09:39 గంటలకు మృతదేహం గురించి పెట్రోలింగ్ మొబైల్‌కు కాల్ వచ్చింది. వెంటనే పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నీటి నుండి వెలికితీశారు. మృతుడి వయస్సు 30 నుండి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని, అతని చర్మం గోధుమ రంగులో ఉంటుందని భావిస్తున్నారు. మృతదేహం వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదు, స్థానికులు మృతుడిని గుర్తించలేకపోయారు. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, తదుపరి చర్యల కోసం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి గుర్తింపు గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే బాచుపల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఫోన్ నెం. 1.8712663169 (బాచుపల్లి పోలీస్ స్టేషన్)2) 8712568307 (హరీష్, ఎస్ఐ)3) 08712663160 (ఎస్‌హెచ్‌ఓ, బాచుపల్లి పోలీస్ స్టేషన్)

## రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు:ఉపకమిషనర్ రామేశ్వరరావు



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 21: ఫుట్పాట్లను రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని గాజులరామారం ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని బాచుపల్లి రహదారి ఫుట్ పాత్ పైన ఉన్న ఆక్రమణలను సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అట్టి నిర్మాణాలను తొలగిచాలని ఎన్ని సార్లు చెప్పిన వినకపోవడంతో అధికారులు కూల్చివేతలు నిర్వహించారు. సర్కిల్ పరిధిలో రహదారులపై అక్రమ ఆక్రమణలు చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, భూా మచెందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎస్ రావు నగర్‌లో మహావీర్ బ్యాంక్ ఘన వార్షికోత్సవం - రూ. 18.96 కోట్ల వ్యాపారంతో అభివృద్ధి దిశగా దూసుకెళ్తున్న బ్రాంచ్




**కాప్రా, ఏప్రిల్ వెలుతురు :** ఏ ఎస్ రావు నగర్‌లోని మహావీర్ బ్యాంక్ బ్రాంచ్ తన తొలి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంది. ఈ సందర్భంగా బ్యాంక్ గత ఏడాది సాధించిన ప్రగతిని అధికారులుచెప్పి, భవిష్యత్తు లక్ష్యాలను వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఉన్నతాధికారులు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొని ఉత్సాహంగా జరుపుకున్నారు. గత ఏడాది కాలంలో బ్రాంచ్ విశేష వృద్ధిని నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మొత్తం డిపాజిట్లు రూ. 5.35 కోట్లకు చేరగా, లోన్లు మరియు అడ్వాన్సులు రూ. 13.61 కోట్లుగా నమోదయ్యాయి. దీంతో బ్రాంచ్ మొత్తం వ్యాపారం రూ. 18.96 కోట్లకు పెరిగినట్లు వెల్లడించారు. ఈ వృద్ధి బ్యాంక్ సేవలపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ అందిస్తున్న సేవలను వివరించారు. ముఖ్యంగా చిన్న వ్యాపారులకు తక్కువ పత్రాలతో వేగంగా లోన్లు అందించడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు క్యూ ఆర్ కోడ్ స్కానర్ సదుపాయం కల్పించడం వంటి చర్యలు వినియోగదారులకు ఎంతో ఉపయుక్తంగా మారాయని తెలిపారు. అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు అందిస్తూ ఖాతాదారులను ఆకర్షిస్తున్నామని చెప్పారు. సాధారణ ఖాతాదారులకు 9 శాతం, సీనియర్ సిటిజన్లకు 9.5 శాతం వడ్డీ అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ అశోక్ కుమార్ జైన్, సీనియర్ వైస్ చైర్మన్ హరినారాయణ వ్యాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని సిబ్బందిని అభినందించారు. బ్యాంక్ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఉద్యోగి పాత్ర కీలకమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత విస్తృత సేవలతో వినియోగదారులకు చేరువ కావాలని సూచించారు. బ్యాంక్ ఎం.డి/సీఈఓ విజయ్ కుమార్ చౌధరి, క్లస్టర్ మేనేజర్ పి.వి. గోపాల్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ పి. మనీష్, రిలేషన్‌షిప్ మేనేజర్లు పి. అనిల్ కుమార్, టి. కార్తిక్, సి.ఎస్.ఓలు సునీత్ కుమార్, స్వప్న జి, సంపత్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

చివరిగా, బ్రాంచ్ విజయానికి తోడ్పడిన సిబ్బందిని ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. రాబోయే సంవత్సరాల్లో మరింత సేవా విస్తరణతో పాటు వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని బ్యాంక్ యాజమాన్యం సంకల్పం వ్యక్తం చేసింది.

# పుల్లూరి దూడయ్య గౌడ్ కన్నుమూత:

# నివాళులర్పించిన సమ్మిగౌడ్, వెంకట్రాం నర్సయ్య గౌడ్



**గౌడ సంఘం మూలస్తంభాన్ని కోల్పోవడం తీరని లోటు: సమ్మయ్య గౌడ్ ఆవేదన.**

**క్రమశిక్షణ కలిగిన విశ్రాంత ఉద్యోగిగా, సామాజిక నేతగా దూడయ్య గౌడ్ సేవలు చిరస్మరణీయం.**

**కేసముద్రం వెలుతురు ఏప్రిల్ 21:** కేసంద్రం మున్సిపాలిటీ పరిధిలోని విశ్రాంత ఉద్యోగి, గౌడ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పుల్లూరి దూడయ్య గౌడ్ కన్నుమూయడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. సామాజిక దృక్పథం కలిగిన నాయకుడిగా, సంఘం బలోపేతానికి ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ పలువురు ప్రముఖులు అశ్రు నివాళులర్పించారు. దూడయ్య గౌడ్ కు భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు.
గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, చీకటి వెంకట్రాం నర్సయ్య గౌడ్ పూలమాలలు వేసి దూడయ్య గౌడ్ భౌతికకాయానికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పారు.
ఈ సందర్భంగా టీచర్ వెంకట్రాం నర్సయ్య, సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. "పుల్లూరి దూడయ్య గౌడ్ కేవలం ఒక ఉద్యోగి మాత్రమే కాదు అని , గౌడ కుల బాంధవులందరికీ ఒక మార్గదర్శి. సంఘం ఆవిర్భావం నుండి నేటి వరకు ఆయన చూపిన చొరవ, చేసిన త్యాగాలు మరువలేనివి. పదవీ విరమణ చేసినా విశ్రమించకుండా సమాజ శ్రేయస్సు కోసమే పరితపించిన గొప్ప వ్యక్తి ఆయన. దూడయ్య గౌడ్ మరణం మనందరికీ, ముఖ్యంగా గౌడ సంక్షేమ సంఘానికి తీరని లోటు" అని ఆవేదన వ్యక్తం జేశారు అన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో మోడెం రవీందర్ గౌడ్, నాగేశ్వరా చారి, సవీన్, చింతనూరి సతీష్, గొర్రె వెంకన్న, సాయిరాం అశోక్ గౌడ్, పబ్బతి సారంగపాణి, కట్టయ్య, పలుస రాకేష్ తదితరులు పాల్గొని దూడయ్య గౌడ్ సేవలను కొనియాడారు.

# బీసీల పట్ల బీజేపీ మనసు మారాలని కోరుతూ మహాత్మా జ్యోతి

# బాపూలే కి వినతి పత్రం సమర్పించిన బీసీ జేఏసీ నేతలు

**ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి బీసీ బిల్లు పెట్టాలి.**


**బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**
మహాత్మ జ్యోతిబాపూలే ద్వి శత జయంతి ఉత్సవాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల పట్ల బీజేపీ మనసు మారాలని కోరుతూ మంగళవారం రోజున బీసీ జేఏసీ నేతలు మహాత్మా జ్యోతి బాపూలే గారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి బీసీ బిల్లు పెట్టాలని జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా ఎంతో వెనుకబడి దుర్భర స్థితిలో ఉన్నారని బీసీ ప్రధానిగా నరేంద్ర మోడీ ఉన్న బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. డి లిమిటేషన్ బిల్లు పట్ల ఉన్న హడావుడిబీసీ బిల్లు పట్ల ఎందుకు లేదో ఎన్డీఏ కూటమి చెప్పాలన్నారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తేనే ఈ దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, యర్రబెల్లి దుర్గయ్య, ఉరిబండి శ్రీనివాస్ యాదవ్, కుమ్మరికుంట్ల సుధాకర్, సయ్యద్ ఫారూక్ తదితరులు పాల్గొన్నారు

# లండన్ లో తెలుగు విద్యార్థికి ఘోర అవమానం

**హైదరాబాద్ ఏప్రిల్ 21 ( వెలుతురు ):** లండన్ లోని యూనివర్సిటీ ఆఫ్ హెర్ట్‌ఫోర్డ్‌షైర్ ( ఖఅఅజవతీంఙఎ శీట ఎవతీటశీతీసంప్త్రఅతీవ ) లో ఎమ్మెస్( మీా ) చేసేందుకు హైదరాబాద్ కు చెందిన ప్రసాద్ రెడ్డి అనే వ్యక్తి 2026 జనవరిలో వెళ్లారు. జనవరి 30న యూనివర్సిటీ యాజమాన్యంతో అకామిడేషన్ విషయంపై మాట్లాడుతుండగా అక్కడ అధికారులు విద్యార్థి ప్రసాద్ రెడ్డిని ( స్టూడెంట్ ఐడి 25050957 ) తీవ్రంగా అవమానించారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ బెగ్గర్ , యూస్ లెస్ ఫెల్లో అంటూ అసభ్య పదజాలంతో దూషించారన్నారు. అంతేకాకుండా ఆ విద్యార్థిని బలవంతంగా ఇండియా కి పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై యూనివర్సిటీ ఉన్నత అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసినప్పటికీ ఫలితంలేకుండా పోయిందన్నారు. విద్యార్థి ప్రసాద్ రెడ్డి తనకు జరిగిన అవమానం తట్టుకోలేక మానసిక వేదనతో లండన్ లో కుమిలిపోయాడు. తన భాద ఎవరికి చెప్పుకోవలో తెలియక మానసిక వేదనతో ఆరోగ్యం క్షీణించింది.




కుటుంబ సభ్యుల సహాయంతో ఇండియాకి తిరిగి వచ్చాడు. ఇండియాకి వచ్చాక కూడా డిస్ స్ట్రెస్ వల్ల ప్రసాద్ రెడ్డి బ్రెయిన్ సంబంధించిన వ్యాధితో ఆసుపత్రి పాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. బహుషత్తులో ప్రసాద్ రెడ్డి విద్యాపరంగా ముందుకు రాణించలేరని వైద్యులు చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన ఆల్ ఇండియా విద్యార్థి సంఘాల నేతలు భారతదేశంలో విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు సంస్థలు కూడా యూనివర్సిటీ ఆఫ్ హెర్ట్‌ఫోర్డ్‌షైర్ విశ్వవిద్యాలయంతో ఎటువంటి అనుసంధానం, అవగాహన ఒప్పందాలు చేసుకోకూడదని అలాగే అక్కడికి తెలుగు విద్యార్థులను, భారతీయులను కూడా పంపకూడదని కోరారు. ఉన్నత విద్యలో ఆచార్యులు విద్యార్థులకు సంస్కారం పెంచాలి కానీ ఈ విధంగా భారతీయ విద్యార్థులను అవమానపరిచే విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. లండన్ తెలుగు విద్యార్థి అసోసియేషన్ తో మాట్లాడామని... హెర్ట్‌ఫోర్డ్‌షైర్ యూనివర్సిటీ పై లీగల్ యాక్షన్ తీసుకుంటామని ఆల్ ఇండియా విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. విద్యార్థి ప్రసాద్ రెడ్డికి న్యాయం జరిగేవరకు న్యాయ పోరాటం చేస్తామన్నారు. దీనిపై దేశ స్థాయిలో రాజకీయ పార్టీలు, ప్రభుత్వ అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెను జయప్రదం

# చెయ్యండి:ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసురత్నం.

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్**
ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కొరకు రేపటి నుండి జరిగే సమ్మెను జయప్రదం చెయ్యాలని కోరుతూ నేడు జీడిమెట్ల బస్సు డిపో ఎదురుగా కార్మికుల సన్నాహక సదస్సులో ఏఐటీయూసీ నాయకులు ఏసురత్నం,జిల్లా అధ్యక్షులు స్వామి,నియోజకవర్గం అధ్యక్షులు హరినాథ్ రావ్,ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి డేనియల్,కార్మికులు రాజు,గోవర్ధన్ శ్రీనివాస్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఆర్టీసీ కార్మికులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని కోరుతున్నారే తప్ప వారు కొత్త కోరికలు కోరట్లేదని,ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి గెలిచాక ప్రభుత్వాలు వాటిని అమలు




చెయ్యక పోవడం సిగ్గుచేటని వెంటనే వారి డిమాండ్లను తీర్చాలని అన్నారు.ప్రభుత్వం మొండికి పోతే కార్మికులు సమ్మెకు పోవడం ఖాయమని ప్రభుత్వానికి చెడ్డపేరు రావడం ఖాయమని అన్నారు.సమ్మె జయప్రదం కొరకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతూ ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శస్త్రచికిత్స అనంతరం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని జనసేన నాయకుల ప్రత్యేక పూజలు...

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21వెలుతురు:** జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల శస్త్రచికిత్సకు లోనైన నేపథ్యంలో ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కూకట్ పల్లి గోపాల్ నగర్‌లోని కూకట్ పల్లి జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోకుల్ ఫ్లాట్స్ పరిధిలోని శ్రీ అభయ వీరాంజనేయస్వామి ఆలయంలో పవన్ కళ్యాణ్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పూజలలో భాగంగా ప్రత్యేక ఆకు పూజ నిర్వహించగా, ఆయన ఆరోగ్యం చక్కగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై, పవన్ కళ్యాణ్



గోత్ర నామంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 108 కొబ్బరికాయలు కొట్టి ఆయన త్వరగా కోలుకోవాలని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ పవన్ కళ్యాణ్ యూత్ ఫోర్స్ సభ్యులు, జనసేన పార్టీ నాయకులు, స్థానిక కాలనీ వాసులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

## నల్గొండ నాగార్జున డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..




**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:** హైదరాబాద్‌లోని వనస్థలిపురం ప్రాంతరోని కినేరా గ్రాండ్‌లో మంగళవారం రోజున నల్గొండ నాగార్జున డిగ్రీ కాలేజ్‌కు చెందిన 1975ఉ1978 B.A. E.P.P బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. దాదాపు 48 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు ఒకేచోట కలుసుకుని, తమ విద్యార్థి దశ జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆనందభరిత వాతావరణంలో పాల్గొన్నారు. ఈ సమావేశం అందరిలోనూ అపూర్వమైన స్నేహబంధాన్ని మరింత బలపరిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొలిశెట్టి లక్ష్మయ్య, ఛైర్మన్, పెన్షనర్స్ జేఏసీ తెలంగాణ, ఈ సమావేశాన్ని అభినందిస్తూ, పాత స్నేహితులు తిరిగి కలుసుకోవడం ఒక గొప్ప అనుభూతి అని పేర్కొన్నారు. సమాజంలో అనుబంధాలను బలపరచడానికి ఇలాంటి సమావేశాలు ఎంతో అవసరమని అన్నారు. ఈ సమావేశంలో వెంకట్ నర్సయ్య, కర్ణం శ్రీకాంత్, పి. వెంకటరెడ్డి, ప్రేమకుమారి, సుశీల, సుధాకర్ రెడ్డి, సత్తయ్య, జనార్ధన్ రెడ్డి, ఎం.ఎ. మస్తాన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్న సభ్యులు తమ అనుభవాలను పంచుకుంటూ, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆత్మీయ సమావేశాలను కొనసాగించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం ఎంతో విజయవంతంగా ముగిసింది.

## లోయపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న పల్లె గోపాల్ గౌడ్, గ్రామసర్పంచ్ ఆంగోత్ రఘురాం నాయక్



**మంచాల వెలుతురు ఏప్రిల్ 21:** మంచాల మండలం లోయపల్లి గ్రామంలో కంఠమహేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ కారింగ్ సదా నంద్ గౌడ్ నివాసంలో జరిగిన శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవంలో పాల్గొని ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన టిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకుడు పల్లె గోపాల్ గౌడ్ లోయపల్లి గ్రామ సర్పంచ్ ఆం గోత్ రఘురాంనాయక్ అనంతరం సదానంద్ గౌడ్ పల్లె గోపాల్ గౌడ్ ను రఘురాం నాయక్ ను శా లువతో ఘనంగాసన్మానించారు ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆంగోత్ ప్రవీణ్ నాయక్ (బొట్టు)జానయ్యగౌడ్ సదానంద్ గౌడ్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా CNAPS కుశాలి గౌడ్ జాతీయ స్థాయిలో 2వ ర్యాంక్






**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:** విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా CNAPS కుశాలి గౌడ్ జాతీయ స్థాయిలో 2వ ర్యాంక్ సాధన విద్యార్థులలో దాగి ఉన్న విద్యా ప్రతిభను వెలికితీసి, అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న Council for Nurturing Academic Potential in Students (CNAPS) సంస్థ దేశవ్యాప్తంగా వివిధ పోటీ పరీక్షలు, క్విజ్‌లు నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తోంది. ఈ సంస్థ నిర్వహించే కార్యక్రమాల ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికేట్లు, అవార్డులు అందించబడుతున్నాయి. దీంతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరిగి, ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగేందుకు ప్రేరణ లభిస్తోంది. ఇటీవల CNAPS ROM .Regional Olympiad in Mathematics. పోటీ పరీక్షలో నల్గొండ జిల్లా బంగారిగడ్డ గ్రామానికి చెందిన బోయపల్లి మంజుల ఉ సైదులు గౌడ్ దంపతుల కుమార్తె, 6వ తరగతి విద్యార్థిని కుశాలి గౌడ్ జాతీయ స్థాయిలో 2వ ర్యాంక్ సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతీలో నిర్వహించిన కార్యక్రమంలో జచీూాా సంస్థ ప్రతినిధులు కుశాలి గౌడ్‌కు బహుమతిని అందజేశారు. పోటీ పరీక్షలో విజయం సాధించిన కుశాలి గౌడ్‌కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంఘం అధ్యక్షులు బొంగు రఘు గౌడ్ శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పటాన్‌చెరు అభివృద్ధిపై మంత్రి దామోదర్ రాజనర్సింహతో కాట శ్రీనివాస్ గౌడ్ భేటీ

**ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ**



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని వారి నివాసంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా స్థానిక మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ఇతర ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ అంశాలపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు.



**మోత్కూర్, ఏప్రిల్ 21,(వెలుతురు న్యూస్ ):**ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మోత్కూర్ వారు సంఘ భవనంలో ఏప్రిల్ మాసంలో పుట్టినరోజు గల పెన్షనర్లకి సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ నెలలో సుత్తోజు గురుమూర్తి, జక్కుల బిక్షం, సురోజు యాదమ్మ, కుకునూరు లక్ష్మారెడ్డి మరియు శ్రీరంగం నరసయ్య గార్లకు జన్మదిన వేడుకలు జరిగినవి.వేడుకలు జరుపుకున్నవారు మాట్లాడుతూ తమ జీవితములో ఇది ఒక మధురమైన ఘట్టము అని, మాకు ఇంతవరకు పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం తెలియదని ఈ సందర్భం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.
ఇట్టి కార్యక్రమం యూనిట్ అధ్యక్షులు బి.యాది రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అవిలిమల్లు, యూనిట్ ఉపాధ్యక్షులు టి. మనోహర చారి గ, యూనిటీ కార్యదర్శి ఏ.వల్ల భాయ్ , కోశాధికారి యాదగిరి ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.రామ్ రెడ్డి, జిల్లా ప్రతినిధులు ఏ. సత్యనారాయణ, ఎస్.భాస్కరాచారి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### శివనగర్ అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు.



**మోత్కూర్, ఏప్రిల్ 21,(వెలుతురు న్యూస్ ):**మోత్కూర్ మండలం ముషిపట్ల గ్రామం శివనగర్ అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే సంబరాలను ఘనంగా జరిపారు. అంగన్వాడీ టీచర్ భార్గవి పిల్లలచే ఈ అకాడమీ సంవత్సరం నేర్చుకున్న కథలు, ఆటలు, పాటలు, ఇంగ్లీష్, తెలుగు ఓనమాలు తల్లితండ్రుల ముందు చెప్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ అంగన్వాడీ పాఠశాలలో పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు చదువు కూడా ప్రైవేట్ స్కూల్ లకు తీసిపోకుండా నాణ్యత ను కలిగి ఉంటుంది కాబట్టి తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు.కార్యక్రమంలో ఆయా అండాలు, తల్లిదండ్రులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేయాల్సిందే ..

**బిజెపి యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు**





**యాదగిరిగుట్ట ఏప్రిల్ 21 వెలుతురు** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కొండపైన అనేక సంవత్సరాలుగా కొనసాగుతూ దేవస్థానం ఆదాయానికి గండి కొడుతూ, మరోవైపున నిరుద్యోగులకు ఉపాధి లేకుండా చేస్తున్న వర్తక సంఘాన్ని రద్దు చేయాలని కోరుతూ యాదగిరిగుట్ట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో దేవదాయ ధర్మాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా కొండపైన దుకాణాలను ఏర్పాటు చేసుకొని వాటిని రెన్యువల్ చేస్తూ టెండర్ వేయకుండా వివిధ రాజకీయ పార్టీల ,ప్రభుత్వ అధికారాన్ని అడ్డం పెట్టుకొని భక్తులను ఇబ్బంది పెట్టడమే కాకుండా , దేవస్థానం ఆదాయానికి గండి కొడుతున్నటువంటి వర్తక సంఘాన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వర్తక సంఘాన్ని రద్దుచేసి నిరుద్యోగులకు స్థానికులకు , దేవాలయం పునర్నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ఉపాధి కల్పించాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ డిమాండ్ చేశారు . ఎండోమెంట్ చట్టం ప్రకారం ఒక దుకాణాన్ని ఇన్ని సార్లు రేన్యువల్ చేయడం చట్ట విరుద్ధం అని చట్టాలు ఈ వ్యాపారులకు వర్తించవా? అని ప్రశ్నించారు. దుకాణాల రేన్యువల్ కోసం భారీ ఎత్తున డబ్బులు చేతులు మారేందుకు సమయం ఆసన్నమైందని ఆరోపించారు. ఈసారి గనుక షాపులను రెన్యువల్ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అవసరమైతే యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం రద్దు కోసం రాష్ట్రస్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్ , శివరాత్రి శ్రీశైలం ,బోగా అజయ్ ,శ్రీనాథ్ ,విజయ్ ,ప్రవీణ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

### బడి బాట కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ విక్రమ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 21:** గ్రామం ఇంద్రపాలనగరం విద్యార్థులు,ఉపాధ్యాయులతో కలిసి పలు వీదులలో తిరుగుతూ ప్రైవేట్పాఠశాల లో చదువుకునే విద్యార్థుల తల్లితండ్రులకు ప్రభుత్వ పాఠశాల లో ఉన్న సౌకర్యాలు గురించి వివరించారు.ఆహ్లాదకరమైన స్నేహపూరిత వాతావరణంఇంగ్లీష్ మీడియం లో బోధన, విద్యార్థులపై వ్యక్తి గత శ్రద్ధ తో బోధన నాణ్యమైన ఉచిత విద్య.ఆటలద్వారా అబ్యాసంవిద్యార్థుల ప్రగతిపై నెలకోసారి పి టీఎం అనుభవజ్నులైన అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు.ప్రతివిద్యార్థి పై ప్రతేక శ్రద్ధ చూపిస్తూ సులభమైన మరియు ఆధునిక విధానాలతో బోధన.ఉచిత పాఠ్య పుస్తకాలు, మరియు నోట్ బుక్స్.ఉచిత యూనిఫార్మ్.పౌష్టికాహారం తో కూడిన మధ్యాహ్న భోజనం,మధ్యాహ్న భోజనం లో విద్యార్థులకు వారానికి 3 గుడ్లు, వారానికి 3 రోజులు బెల్లం తో కూడిన రాగిజావా ఇస్తున్నారు. మన పిల్లలని సర్కార్ బడులలో చదివించుకుందాం. సర్కార్ బడులను కాపాడుకుందాం అని విద్యార్థులు తల్లి తండ్రులకు అవగాహన కల్పించిన ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వరికుప్పల స్వామి, ప్రధానోపాధ్యాయులు కే. శేఖర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తవుటం బిక్షపతి, మందడివిద్యాసాగర్ రెడ్డి,రాస వెంకటేష్, రవ్వ నర్సింహా, ఈరపల్లి మల్లయ్య, మందడి శ్రీధర్ రెడ్డి,తదితరులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.

# మా సంస్థలపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

**చల్లూరు క్రషర్ కు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు ఏలాంటి సంబంధం లేదు**

**మీడియా సమావేశంలో**

**చల్లూరు క్రషర్ యజమాన్యం స్పష్టీకరణ**



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 21 వెలుతురు**గత కొంతకాలంగా వివిధ పత్రికలు, సామాజిక మాధ్యమాలు యూట్యూబ్ ఛానళ్లలో పలువురు మా సంస్థలు శ్రీ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ , శ్రీని డెవలపర్స్ పై. అలాగే మా సంస్థల యాజమాన్యం పై మా క్రషర్ విషయంలో వస్తున్న ఆరోపణలు మాకు తీవ్రంగా బాధ కలిగిస్తున్నాయని శ్రీ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ శ్రీని డెవలపర్స్ మేనేజింగ్ పార్ట్నర్లు కర్నాటి శ్రీదేవి, కర్నాటి యశ్వంత్ శ్రీనివాస్ లు స్పష్టం చేశారు. గత కొంతకాలంగా మా సంస్థలపై వస్తున్న ఆరోపణలు విమర్శలు అవాస్తవం అని , నిరాధారమైనవని వారు తెలిపారు. మంగళవారం వారు మీడియా సమావేశంలో మాట్లాడారు . వరుసగా తమ సంస్థలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో అసలు వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం మా బాధ్యతగా భావిస్తున్నామని వారు అన్నారు. శ్రీ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ శ్రీని డెవలపర్స్ మేనేజింగ్ పార్ట్నర్ కర్నాటి శ్రీదేవి మీడియా సమావేశంలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.
2019 ఏప్రిల్ నెలలో మేము శ్రీ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ పేరుతో చల్లూరు గ్రామం, రాజపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లాలో, సర్వేనెంబర్ 322 మరియు అనుబంధ నెంబర్లలో 70 ఎకరాల భూమికి డిటిసిపి ద్వారా లేఅవుట్ అనుమతులు పొందాము. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్స్ , లేఅవుట్ ప్లాన్ పత్రాలు మా వద్ద ఉన్నాయి.
లేఅవుట్ ప్రాంతంలో ఎక్కువగా రాయి ఉండటంతో, అభివృద్ధి పనుల కోసం బ్లాస్టింగ్ అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, నా భర్త నారాయణరావు 2021లో క్రషర్ యూనిట్ స్థాపించాలని నిర్ణయించి, సంబంధిత అన్ని ప్రభుత్వ విభాగాల నుండి -ఇండస్ట్రీస్, పొల్యూషన్ కంట్రోల్ ఎలక్ట్రిసిటీ విభాగాల నుండి అవసరమైన అనుమతులు పొందారు. సంబంధిత పత్రాలు అన్ని మా వద్ద ఉన్నాయి.
మొదటి వెంచర్లో బ్లాస్టింగ్ ద్వారా వచ్చిన రాయిని మేము లేఅవుట్ రోడ్ల నిర్మాణం , అభివృద్ధి పనుల కోసం మాత్రమే వినియోగించుకున్నాము. ఈ సందర్భంలో మైనింగ్ శాఖ వారు రాయల్టీ చెల్లించాలని నోటీసు ఇచ్చారు. మేము ఆ నోటీసును స్వీకరించి, వాయిదాల ద్వారా చెల్లించేందుకు అనుమతి పొంది, ఆ మేరకు చెల్లింపులు చేసి రసీదులు పొందాము. 2024 ఆగస్టు 8న నా భర్త నారాయణరావు మరణించడంతో, క్రషర్ యూనిట్ను శ్రీ హరి కి లీజుకు ఇవ్వడం జరిగింది. ఈ లీజు ఒప్పందానికి సంబంధించిన పత్రాలు మా వద్ద ఉన్నాయి. లీజు ఒప్పందం ప్రకారం, ఆయన ప్రతి నెలా లీజు మొత్తాన్ని మా
బ్యాంక్ ఖాతాకు జమ చేస్తూ వస్తున్నారు. దీనికి సంబంధించిన బ్యాంక్ స్టేట్మెంట్లు కూడా అందుబాటులో ఉన్నాయి.
ఇలాంటి విషయాల్లో ప్రస్తుత ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను అనవసరంగా ఇన్వాల్వ్ చేయడం మాకు ఎంతో బాధ కలిగిస్తోంది. ఈ క్రషర్ వ్యవహారానికి ప్రస్తుత ప్రభుత్వంలోని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు గానీ, గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకైనా ఎటువంటి సంబంధం లేదు. వాస్తవాలను నిర్ధారించుకోకుండా తమ సంస్థలపై ఇలాంటి అసత్య ఆరోపణలు విమర్శలు చేయడం సరి అయింది కాదని వారు అన్నారు. ప్రతి ఒక్కరు తమ సంస్థ గురించి వాస్తవాలను తెలుసుకోవాలని ఇకముందు తమ సంస్థపై నిరాధారమైన ఆరోపణలు చేయకూడదని అన్నారు . ఈ సమావేశంలో వేణుగోపాలరావు క్రషర్ యూనిట్ లీజు దారులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# నేతల హౌస్ అరెస్టులు, పోలీసుల మోహరింపుతో ...రాజకీయ ఉద్రిక్తత..!!?

**వాస్తవాలు తెలుసుకునేందుకు చల్లూరు క్రషర్ కంపెనీ పర్యటనకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు**

**తెల్లవారుజాము నుండి నేతలను ఎక్కడికి అక్కడ హౌస్ అరెస్టు చేసిన పోలీసులు**

**చల్లూరు ప్రెషర్ కంపెనీకి వెళ్లే అన్ని మార్గాల్లో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు , పికెటింగ్ ఏర్పాటు**



**యాదగిరిగుట్ట , ఏప్రిల్ 21 వెలుతురు** చల్లూరు క్రషర్ కంపెనీ వ్యవహారంతో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఎలాంటి సంబంధం లేదు అని తగిన ఆధారాలతో కంపెనీ వద్దకు బయలుదేరేందుకు సిద్ధమైన తమను పోలీసులు హౌస్ అరెస్టులు చేయడం సరికాదని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ అన్నారు. రాజపేట మండలం చల్లూరు క్రషర్ కంపెనీ వద్ద వాస్తవాలు తెలుసుకునేందుకు ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నేతలు మంగళవారం చల్లూరు క్రషర్ కంపెనీ పర్యటనకు సిద్ధమయ్యారు. నేతల పర్యటన నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరిగే అవకాశం ఉందన్న కారణంతో పోలీసులు ముందస్తుగా పలువురు ప్రజాప్రతినిధులను, కాంగ్రెస్ నేతలను ఎక్కడికి అక్కడ మంగళవారం తెల్లవారుజాము నుంచే హౌస్ అరెస్టు చేశారు. దీంతో రాజకీయంగా ఒకింత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చల్లూరు క్రషర్ కంపెనీకి వెళ్లే అన్ని మార్గాలలో పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా మరోవైపున చల్లూరు క్రషర్ కంపెనీ వద్ద ఆ కంపెనీ యజమానులు ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి క్రషర్ కంపెనీకి , శ్రీ కన్స్ట్రక్షన్స్ డెవలపర్స్ సంస్థకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కాగా చల్లూరు క్రషర్ కంపెనీ విషయంలో ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఎలాంటి సంబంధం లేదని వాస్తవాలను ప్రజలకు, మీడియాకు తెలియజేసేందుకు వెళుతున్న తమను హౌస్ అరెస్టు చేయడం సరి అయింది కాదని పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు , నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి మచ్చలేని తమ నాయకుడు ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై నిరాధారమైన ఆరోపణలు చేయడం బి ఆర్ ఎస్ నాయకులకు తగదని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని నిరాధారమైన లేనిపోని ఆరోపణలు విమర్శలు తమ నాయకుడు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై చేస్తే సహించేది లేదని ఆమె అన్నారు. ఆమె వెంట యాదగిరిగుట్ట మాజీ ఉపసర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్ , గౌలికర్ అరుణ రాజేష్ పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా మీడియా విభాగం కన్వీనర్ ఏరుకొండ నాగరాజు నియామకం




**నల్గొండ ఏప్రిల్ 21 (వెలుతురు ):**మంగళవారం రోజున నల్గొండ జిల్లా కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి అధ్యక్షతన, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం(ర=ఖా) రాష్ట్ర అధ్యక్షుడు నడి కూడా జయంతి రావు నాయకత్వంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం ఆధ్వర్యంలో జిల్లా మీడియా విభాగం కన్వీనర్ గా ఏరుకొండ నాగరాజు గారిని అధికారికంగా నియమించడం జరిగింది.నాగరాజును ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ,మీడియా విభాగం సంఘానికి శక్తివంతమైన వేదికగా నిలిచి,సంఘ కార్యక్రమాలు మరియు సమస్యలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ,సంఘ అభివృద్ధి కోసం ప్రతి నాయకుడు తన వంతు కృషి చేయాలని,ముఖ్యంగా మీడియా విభాగం ద్వారా సంఘ స్వరాన్ని బలంగా వినిపించాలని సూచించారు.కో కన్వీనర్ గంగాధర్ వెంకటేశ్వర్ నాగరాజు శుభాకాంక్షలు తెలియజేసి,తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని ఆకాంక్షించారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఏరుకొండ నాగరాజు మాట్లాడుతూ,తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కుమ్మరి సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.సంఘ కార్యకలాపాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం,యువతను సంఘంతో కలుపుకోవడం వంటి అంశాల్లో తన వంతు సేవలు అందిస్తానని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రచార కార్యదర్శిగా నిమ్మనగోటి శ్యాం ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చిట్టి మల్ల దశరథ,నిదానంపల్లి వెంకటస్వామి,బత్తుల కృష్ణయ్య,తాడూరు చంద్రం కంచర్ల రాము,చిట్టిమల్ల ఆంజనేయులు,నిమ్మనగోటి సత్తయ్య,ఆమంచి వెంకటేశ్వర్లు,కామిశెట్టి శ్రీనివాస్,ఆమంచి శ్రీనివాస్, దానపల్లి బాలకృష్ణ,మరియు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ చిలువేరు సత్తయ్య,నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జ్,నిమ్మన గోటి శ్యాంప్రసాద్,సాగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎలిజాల వెంకన్న మిర్యాలగూడ ఇంచార్జ్ జమ్మి చెట్టు వేణుగోపాల్ తదితరులు కులస్తులు పాల్గొన్నారు

## ఇంద్రపాల నగరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ & డైరెక్టర్ లతో కలిసి ప్రారంభం**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 21:** ఇంద్రపాలనగరం గ్రామంలో ఐకెపి & పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లతో, కలిసి ప్రారంభోత్సవాలలో పాల్గొన్న సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ఇంద్ర పాలనరం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోల్లు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కోరారు. ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ లు,రైతులు,ఐకేపీ నిర్వాహకులు,మహిళా సంఘాల అధ్యక్షురాలు, వ్యవసాయ అధికారులు,ఐకేపీ ఏబీఎన్ సీసీ, పిఏసిఎస్ అధికారులు వివద పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తాగుతున్న నలుగురు వ్యక్తులు అరెస్టు

**రామన్నపేట ఎస్సై డి. నాగరాజ్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 21:** మంగళవారం రోజున అనగా తేది 21.04.2026 రోజు మధ్యాహ్నం 12.00 గంటల సమయం లో రామన్నపేట గ్రామా శివారులో ఉన్న గరిక సత్యనారాయణ ఫంక్షన్ హాల్ వెనుకాల ఉన్న కాళీ ప్రదేశం లో గంజాయి త్రాగుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా! ఇట్టి సమాచారం పై రామన్నపేట ఎస్సై సిబ్బంది మరియు ఇద్దరి పంచుల సమక్షం లో వెళ్లి చూడగా అక్కడ నలుగురు వ్యక్తులు పిల్లీ నవీన్ ల/శీ గోపాల్ శాపెల్లి గ్రామం నార్కెట్పల్లి మండలం, క్రాంతికుమార్ ల/శీ రమేష్, నివాసం ఎనుగులదోరి గ్రామం నార్కెట్పల్లి మండలం, సూరారం ప్రసాద్ తండ్రి శ్రీను, నివాసం: బాచుప్పల గ్రామం రామన్నపేట మండలం మేడి లోకేష్ తండ్రి కుమార్, నివాసం: రామన్నపేట గ్రామం & మండలం అని తెలుసుకొని అక్రమంగా గంజాయి కలిగి ఉండడం నేరం కనుక పంచనామా నిర్వహించుకొని వారి వద్ద నుండి 120 గ్రాముల గంజాయి ని మరియు 3 మొబైల్ ఫోన్ లను స్వాదినం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునము ఇట్లు, డి.నాగరాజు, ఎస్సై రామన్నపేట.

# హోతి 'బి 'గ్రామంలో మామిడి తోటలపై శిక్షణ కార్యక్రమం





### ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో

### రైతులకు అవగాహన సదస్సు...

**జహీరాబాద్ వెలుతురు, ఏప్రిల్ 21:**జహీరాబాద్ మండలంలోని హోతి 'బి' గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి తోటల నిర్వహణపై శిక్షణ మరియు అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించి, మామిడి సాగులో ఉత్పాదకతను పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీ సోమేశ్వరరావు గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న సబ్సిడీల గురించి రైతులకు వివరించారు. మామిడి తోటలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఫ్రూట్ కవర్ వినియోగం ద్వారా పండ్ల నాణ్యతను మెరుగుపరచడం, హార్వెస్టింగ్ సమయంలో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులు వంటి అంశాలను సమగ్రంగా వివరించారు. అలాగే మామిడి తోటల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై కూడా రైతులకు మార్గనిర్దేశం చేశారు.
అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్ వినియోగం ద్వారా నీటి ఆదా, దిగుబడి పెరుగుదల సాధ్యమని తెలియజేశారు. ఆయిల్ పామ్ సాగు ప్రాముఖ్యత మరియు దాని ఆర్థిక ప్రయోజనాలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉద్యాన అధికారి పండరి, డివిజన్ వ్యవసాయ అధికారి బిక్షపతి , ఉద్యాన విస్తరణ అధికారి (ఎజూ) విట్టల్, హోతి దీ గ్రామ సర్పంచ్ మచందర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే కేవీకే నుండి డా. వరప్రసాద్, డా. శైలజ హాజరై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు. ఇక ఈ కార్యక్రమంలో రైతులు మల్లేష్, అరవింద్ సహా పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా మామిడి తోటల నిర్వహణలో పాటించాల్సిన సరైన పద్ధతులపై రైతులకు ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడింది. ఈ అవగాహన సదస్సు ద్వారా రైతులు మామిడి సాగులో ఆధునిక పద్ధతులను అవలంబించి అధిక దిగుబడి సాధించవచ్చని అధికారులు తెలిపారు.

# రైకోడ్ మండలంలో భూసార పరీక్షలు

### ◈ సమతుల్య ఎరువులపై

### రైతులకు అవగాహన కార్యక్రమం...






**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండలంలోని హులగేరా మరియు మహ్మద్పూర్ గ్రామ రైతులకు డి.డి.ఎస్ఉకేవీకే ఆధ్వర్యంలో భూసార పరీక్షలు మరియు సమతుల్య ఎరువుల యాజమాన్యం పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రైతులకు శాస్త్రీయ వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించడం లక్ష్యంగా జరిగింది. ఈ సందర్భంగా భూసార పరీక్ష నిపుణులు ఈ. స్వామి మాట్లాడుతూ, శాస్త్రీయ పోషక నిర్వహణలో మట్టి పరీక్ష ఎంతో కీలకమని తెలిపారు. మట్టి విశ్లేషణ ద్వారా భూమి సారవంతత స్థితిని అంచనా వేసి, పంటలకు అవసరమైన పోషకాలను సరైన మోతాదులో అందించవచ్చని వివరించారు. అధికంగా లేదా తక్కువగా ఎరువులు వినియోగించడం వల్ల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతుందని, అందువల్ల మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల వినియోగం అవసరమని రైతులకు సూచించారు. అలాగే మట్టి నమూనాలను సేకరించే విధానంపై ప్రదర్శన ఇచ్చిన ఆయన, పొలాల సరైన ఎంపిక, 6–9 అంగుళాల లోతులో నమూనా సేకరణ, శుభ్రమైన పరికరాలతో నమూనా తీసుకోవడం, వాటిని కలిపి ప్రాతినిధ్య నమూనాగా తయారు చేయడం, సరైన లేబులింగ్ చేసి భూసార పరీక్ష కేంద్రానికి పంపించడం వంటి పద్ధతులను ప్రాక్టికల్‌గా వివరించారు. ఇక శాస్త్రవేత్త (అగ్రానమీ) వి. రమేష్ మాట్లాడుతూ సమగ్ర పోషక నిర్వహణ (×చీవీ) ముఖ్య సూత్రాలను రైతులకు వివరించారు. సేంద్రీయ ఎరువులైన వర్మికంపోస్ట్, మేక ఎరువు వినియోగం ద్వారా మట్టి ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. జీవ ఎరువులు, గ్రీన్ మాన్యూర్ వినియోగం, పంట అవశేషాలను మళ్లీ భూమిలో కలపడం వంటి చర్యలు భూసారాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారుఅదేవిధంగా పంటల మార్పిడి (జతీశీజూ =శ్రీఆశీఅ), అంతర పంటల సాగు (×త్వతీఎతీశీజూజూఆఅస్త్ర) విధానాలు అనుసరించడం ద్వారా నేలలో పోషక సమతుల్యతను కాపాడుకోవచ్చని సూచించారు. అధికంగా నత్రజని మరియు కాంప్లెక్స్ ఎరువుల వినియోగం మట్టికి హానికరమని, వాటి వినియోగాన్ని తగ్గించి సమతుల్య ఎరువుల విధానాన్ని అనుసరించాలని రైతులకు సూచించారు. కార్యక్రమం అనంతరం హులగేరా గ్రామానికి చెందిన రైతులకు ముందుగా సేకరించిన మట్టి నమూనాల ఆధారంగా సిద్ధం చేసిన భూసార ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్డుల ద్వారా రైతులు తమ భూమికి అవసరమైన ఎరువుల మోతాదులను సులభంగా తెలుసుకుని అమలు చేసుకునే వీలుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.డి.ఎస్ సూపర్వైజర్లు బాలన్న, పూలమ్మ, వినయ్ పాల్గొనగా, పెద్ద సంఖ్యలో రైతులు, మహిళా రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం రైతుల్లో శాస్త్రీయ వ్యవసాయం పట్ల చైతన్యం కలిగించిందని నిర్వాహకులు తెలిపారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 21: మండలం జనం పెల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క నరేందర్ కూతురు పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం పట్టణ కేంద్రంలోని జెపి గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, ఎండి ఆమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పైల్ల వెంకటరెడ్డి యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ వార్డు మెంబర్ నల్ల సైదులు, నాయకులు అనంతోజ్ రాజు, నడిగోటి నగేష్, బీరం రాజిరెడ్డి, బాసాని రాజు, చొప్పరి లింగయ్య, ఎంపల్ల సత్తయ్య, ఎర్రబోయిన సత్తయ్య, నారపాక రమేష్, శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్న సర్పంచ్ విక్రమ్



రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 21: గ్రామం ఇంద్రపాల్ నగరం అంగన్వాడీ లో జరిగినపోషణ పక్వాడా" పోగ్రామ్ మరియు గ్రాడ్యుయెషన్ డే-కార్యక్రమం. సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 5+ పిల్లలకి చిన్నారులకు ప్రిస్కూల్ సర్టిఫికెట్స్ సర్పంచ్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మాట్లాడుతూ పిల్లల ని ప్రభుత్వ పాఠశాల లకు పంపించాలని తల్లితండ్రులకు అవగాహనా కల్పించారు. సూపర్ వైజర్ హేమలత,గర్భవతులు -బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవాలని అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,మల్లేశం,అంగన్వాడీ టీచర్లు బి. సుజాత,ఎం రేణుక, కే.మంజుల, టి. సావిత్రి ఆయాలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

### దత్తగిరి కాలనీలో ఆది శంకరాచార్యుల జయంతి వైభవంగా నిర్వహణ

### ◈ స్తోత్ర పారాయణాలతో భక్తి పారవశ్యం...

### ◈ మహిళల విశేష భాగస్వామ్యం, అన్నదాన కార్యక్రమం....





**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని దత్తగిరి కాలనీలో గల శ్రీ సరస్వతీ దేవి మందిరంలో జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా మొదటగా శ్రీ సరస్వతీ దేవి మరియు ఆది శంకరాచార్యుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం సుమారు 100 మంది మహిళలు పాల్గొని శంకరాచార్యుల అష్టోత్తర శతనామావళితో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. తరువాత భక్తి పరవశంతో శంకరాచార్యుల రచనలైన సౌందర్యలహరి, శివానందలహరి, తోటకాష్టకం, గణేశ పంచరత్న స్తోత్రం, గురువాష్టకం తదితర శంకర స్తోత్రాలను సమూహంగా పారాయణం చేశారు. ఈ పారాయణం ఆలయాన్ని ఆధ్యాత్మిక కాంతులతో నింపగా, భక్తులు అపూర్వమైన ఆత్మశాంతిని అనుభవించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా మహా ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానంలో అనేక మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వేడుకల్లో స్థానిక భక్తులు, మహిళలు, పెద్దలు, యువత విశేషంగా పాల్గొని ఆది శంకరాచార్యుల ఆధ్యాత్మిక బోధనలను స్మరించుకున్నారు.

### న్యాల్కల్‌లో ప్రకాష్ రాజ్‌కు వ్యతిరేకంగా

### బీజేపీ ఆందోళన...చిత్రపటం దహనం

### ◈ హిందువుల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలపై ఆగ్రహం....

### ◈ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్....



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**ఇటీవల హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడారని ఆరోపిస్తూ సినీ నటుడు ప్రకాష్ రాజ్‌పైన్యాల్కల్ మండలంలో భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మండల బీజేపీ అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనలో భాగంగా ప్రకాష్ రాజ్ చిత్రపటాన్ని దహనం చేశారు.
ఈ సందర్భంగా మల్లేష్ గంగ్వార్ మాట్లాడుతూ, దేశంలోని కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రకాష్ రాజ్ వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. వెంటనే ప్రకాష్ రాజ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ న్యాల్కల్ మండల ప్రధాన కార్యదర్శి భీమ్ యాదవ్, ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నవీన్ కుమార్, కార్యదర్శులు శ్రీకాంత్ ముదిరాజ్, నర్సింలు, బీజేవైఎం మండల అధ్యక్షుడు సునార్ విష్ణు, నాయకులు వాసు మడివాల్, జక్కుల శ్రీనివాస్, ఓనం రెడ్డి, ఈరన్న, మల్లేష్, బొల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

### న్యాల్కల్‌లో అక్రమ గో రవాణాపై బీజేపీ ఆందోళన...పోలీసులకు వినతిపత్రం

### ◈ గంగ్వార్ ఎక్స్ రోడ్ వద్ద నిరంతరం గోవుల తరలింపు ఆరోపణలు....

### ◈ చర్యలు తీసుకోవాలని డిమాండ్....



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలోని గంగ్వార్ ఎక్స్ రోడ్ మార్గంగా నిత్యం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గోవులను తరలిస్తున్నారని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు న్యాల్కల్ మండల బీజేపీ అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ ఆధ్వర్యంలో పోలీసులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ గంగ్వార్ మాట్లాడుతూ, హిందువులు ఎంతో పవిత్రంగా భావించే గోమాతలను అక్రమంగా తరలించడం బాధాకరమని అన్నారు. గోవులకు సరైన రక్షణ లేకపోవడం దౌర్భాగ్యకరమని పేర్కొంటూ, గోవులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గోవులలో ముక్కోటి దేవతలు ఉన్నారని విశ్వసించే హిందువుల భావాలను గౌరవిస్తూ, అక్రమ గో రవాణాను వెంటనే అరికట్టాలని పోలీసులను కోరారు. అలాగే గంగ్వార్ ఎక్స్ రోడ్ ప్రాంతంలో జరుగుతున్న ఈ అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు కొనసాగితే ప్రజల్లో ఆందోళన మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ న్యాల్కల్ మండల ప్రధాన కార్యదర్శి బిమ్ యాదవ్, కార్యదర్శులు శ్రీకాంత్ ముదిరాజ్, నర్సింలు, బీజేవైఎం మండల అధ్యక్షుడు సునార్ విష్ణు, నాయకులు వాసు మడివాల్ తదితరులు పాల్గొన్నారు.
ఈ వినతిపత్రం సమర్పణ కార్యక్రమం ద్వారా స్థానికంగా గో రక్షణపై చర్చ మరింత ముమ్మరమైంది.

# ఐవిఎఫ్ ,కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు అభినందనీయం

## రక్తదాతలకు హెల్మెట్ లను అందజేసిన జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి నాగరాణి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 21**కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి నాగరాణి హెల్మెట్ల ను,ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాత లేని, మహనీయుల జయంతుల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని,సామాజిక సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.హెల్మెట్ ను ధరించి వాహనాలను నడపాలని, నిబంధనలను పాటించాలని సూచించారు.కార్యక్రమాన్ని నిర్వహించిన ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్, ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్,ప్రధాన కార్యదర్శి ఎర్రం విజయ్ కుమార్,యువజన విభాగం అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్, కొమిరిశెట్టి గంగ రాజం,అర్వపల్లి రమేష్,కూర దిగంబర్, తాటిపాముల సుధాకర్ లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




# ప్యాడీ కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన సివిల్ సప్లై అధికారులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 21**
మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రధాన కార్యదర్శి & కమిషనర్ శ్రీ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్ గారు కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ (పి ఏ సి ఎస్) మరియు గోకుల్ తాండా పీపీసీ (ఐ కె పి)లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, ప్యాడీ కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించారు. ప్యాడీ కొనుగోలులో భాగంగా పని చేస్తున్న అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే రైతులకు చెల్లింపులు త్వరగా జరగేందుకు ఓ పి ఎం ఎస్,టాబ్లెట్లలో నమోదులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రస్తుతం జిల్లాలో మొత్తం 35,300 మెట్రిక్ టన్నుల ప్యాడీ కొనుగోలు జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి (డి సి ఎస్ ఓ), డీఎం (సివిల్ సప్లైస్), డి ఆర్ డి ఓ, డి సి ఓ, డి ఎల్ ఎం ఓ, ఏ డి,(మార్కెటింగ్) మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విధానాలపై రౌండ్ టేబుల్ సమావేశం.

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 21:**
స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ జీడిమెట్ల డిపో కమిటీ, సిఐటియూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె గీత జీడిమెట్ల డిపో జేఏసీ కన్వీనర్ రాజు రాఔఖీ సికింద్రాబాద్ రీజియన్ అధ్యక్షులు జి. రవీందర్ రెడ్డి, ఎన్ఎంయు నాయకులు బాబు, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి కార్యాచరణ లేకపోవడంతో సమ్మె తథ్యమని స్పష్టమవుతున్నది. ఇదే జరిగితే మంగళవారం అర్ధరాత్రి నుంచే మొదటి డ్యూటీ బస్సులు డిపోలకే పరిమితం కానున్నాయి. ఈలోగా సమ్మెను నిరోధించేందుకు ప్రభుత్వం ఏవైనా చర్యలు చేపడితే తప్ప ఈ నెల 22 నుంచి సమ్మె యథాతథంగా కొనసాగుతుందని సమ్మె గడువు దగ్గరపడుతున్నా ప్రభుత్వం నుంచి చర్చల ఊసే లేకపోవడంపై ఆర్టీసీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోకపోతే కచ్చితంగా సమ్మె జరుగుతుందని తేల్చిచెప్తున్నారు.
2025 మే 6న సమ్మెకు దిగనున్నట్టు ప్రకటించిన ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి, సమ్మెకు వెళ్లకుండా నివారించింది. ఇప్పుడు ప్రభుత్వం. సమ్మె నివారణకు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ఎలాంటి చర్చలు జరపకపోవడం వలన ప్రభుత్వమే ఆర్టీసీ కార్మికులను సమ్మెకు వెళ్లే దిశగా ప్రోత్సహిస్తుందని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ భావిస్తున్నదనీ సమ్మెకు వెళ్తున్న కార్మికులపై ఇప్పటికే డిపోల్లో అధికారులు ఆంక్షలు విధించి డిపో పరిసరాల్లో ఉన్న కార్మికులను ఫోటోలు తీయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని. డిపో డిఎంల ఆంక్షలకు భయపడకుండా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు తరలి రావాలన్నారు. కార్మికులు ఐక్యతతో పోడాడితే ఆర్టీసీలో ఇదే చివరి సమ్మె అవుతుందన్నారు



**సమ్మెకు కలిసి వస్తామన్న ఇతర సంఘాలు**

దీర్ఘకాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ఎన్నో వినతులు సమర్పించినా స్పందన లేకపోవడంతో తాము సైతం సమ్మెకు కలిసి వస్తామని జేఏసీలో లేని కార్మిక సంఘాల నేతలు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. తమ కార్యాచరణ ప్రకటించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు యూనియన్ల పునరుద్ధరించాలని, 2021, 2025 వేతన సవరణ, 2017 పీఆర్సీ బకాయిలు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సహా అన్ని సమస్యలను మంగళవారం మధ్యాహ్నంలోగా పరిష్కరించాలని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. లేనిపక్షంలో 22 నుంచి జరిగే సమ్మెకు తాము కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారనీ అన్నారు. ఈకార్యక్రమంలో జీడిమెట్ల డిపో జేఏసీ నాయకులు గోవర్ధన్, కనకయ్య, ×ఖీఖ నాయకురాలు పద్మ, కే.శీను, భాష, తిమ్మప్ప, కరుణాకర్, దుర్గానాయక్ రావుల స్వాతి

# చర్చలు విఫలం.. నేటి అర్ధరాత్రి నుంచి బస్సులు బంద్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**తెలంగాణ ప్రభుత్వంతో టీజీఎస్ఆర్టీసీ జేఏసీ చర్చలు విఫలం అయ్యాయి. దీంతో ఈ రోజు అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతున్నట్లు జేఏసీ పిలుపునిచ్చింది. తమ డిమాండ్లను నెరవేర్చాలని కార్మికులు ఎప్పటినుంచో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గత నెలలో సమ్మె నోటీసులు ఇచ్చినా స్పందన రాలేదు.టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన చర్చలు విఫలం అయ్యాయి. దీంతో ఇవాళ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిచిపోనున్నాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడనున్నారు. బుధవారం ఉదయం షిఫ్ట్ నుంచే కార్మికులు విధులు బహిష్కరించనున్నారు. దీంతో అర్ధరాత్రి నుంచి బస్సులు పూర్తిగా నిలిచిపోనున్నాయి. వేతన సవరణ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ వంటి అంశాలపై ప్రభుత్వాన్ని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు ఆ హామీని నిలబెట్టకోలేదు. అలాగే వేతన సవరణ,



ఇతర ప్రయోజనాలు కల్పించాలని కార్మికులు కోరుతున్నారు.అయితే ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలు పరిశీలించడానికి నలుగురు అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసింది. సమస్య పరిష్కారానికి నాలుగు వారాల గుడువు ఇవ్వాలని కమిటీ సూచించింది. కానీ కమిటీ ప్రతిపాదనలను జేఏసీ ఒప్పుకోలేదు. దీంతో సమ్మె అనివార్యమైందని చెప్పవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా రోజూ లక్షలాది మంది ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ద్వారా మహిళలు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తున్నారు. ఇప్పుడు ఆ సేవలు అన్నీ నిలిచిపోనుండటంతో ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించనుంది. అయితే సమ్మెపై రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన సమ్మె పరిష్కారం, ప్రయాణికులకు ఇబ్బందులు కలగవద్దనే ఆలోచనతో ఆర్టీసీ కార్మికుల డిమాండ్స్ పై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలు పరిశీలించడానికి నలుగురు అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్టీసీ ప్రతినిధులంతా కమిటీకి మీ అంశాలు విన్నవిస్తే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తాను ప్రభుత్వం దగ్గర కూర్చొని అధికారుల దగ్గర నివేదిక తీసుకొని సమస్యలు పరిష్కారం చేస్తామని స్పష్టం చేశారు. “ఈ బస్సు ప్రయాణం పేదవాళ్ళకి లైఫ్ లైన్.. ఉద్యోగులుగా మీరు, ప్రభుత్వంగా మేము కలిసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత ఉంది. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,ఉద్యోగుల సంక్షేమం ప్రయాణికుల సౌలభ్యం చూస్తాం..

## కో-ఆప్షన్ మెంబర్ కోసం సునీత శ్రీనివాస్ (గోనె)నామినేషన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 21**కామారెడ్డి మున్సిపల్ కో -ఆప్షన్ మెంబర్ కోసం పట్టణానికి చెందిన గోనె సునీత నామినేషన్ వేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు.ప్రభుత్వాసలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాలు,సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ విప్ ఇస్తాక్ షేరు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నం చెరువు అలుగు నాలా సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 21:**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) దుండిగల్ సర్కిల్ పరిధి బౌరంపేట్ డివిజన్ పరిధిలోని మల్లంపేట్ చిన్నం చెరువు అలుగు నాలా సమస్యను పరిష్కరించేందుకు దాదాపు 9.80 కోట్ల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న నాలా నిర్మాణ పనులతో తలెత్తనున్న సమస్యలను స్థానికులు స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్యే శంభీపూర్ రాజు దృష్టికి తీసుకురాగా మంగళవారం ఉదయం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వివిధ విభాగాల అధికారులతో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వరద నీటితో ముంపుకు గురవుతున్న కాలనీల ముంపు సమస్య - పరిష్కారంలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద నీటితో ముంపుకు గురవుతున్న ప్రాంతాల్లో తీవ్రతను తగ్గించే దిశగా చర్యలు చేపట్టి వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రజా ప్రయోజనాలే తమ ప్రాధాన్యతనని, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపి సమస్యను పరిష్కరిస్తామన్నారు.ప్రతిపాదిత నాలా నిర్మాణం వల్ల ఎక్కువగా ఆస్తినష్టం జరిగే పరిస్థితి ఉన్నందున గ్రామం శివారు నుంచి కాకుండా పూర్వపు నాలా ద్వారానే నీటి ప్రవాహ దిశకు అనుగుణంగానే కాలువ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలన్నారు.గ్రామస్తుల ఆందోళన మాకు తెలుసని ఈ సమస్యను ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను అందరి ఆమోదంతో పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ లేక్స్, ఇరిగేషన్, మున్సిపల్, హైడ్రా విభాగాలకు చెందిన పలువురు అధికారులు, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మాదాసు వెంకటేశం, అర్కల అనంతస్వామి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,శామీర్ పేట హన్మంత్ రావు, ఎంబరి ఆంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, నాచారం మురళీ యాదవ్, గ్రామస్తులు, పలు కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు.. 13 మంది దుర్మరణం..



కేరళలోని త్రిస్సూర్‌లో బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు జరిగింది. పేలుడులో 13 మంది చనిపోగా.. 40 మందికి తీవ్రగాయాలయ్యాయి. సంఘటనా స్థలంలో భీకర దృశ్యాలు కన్పిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. బాణాసంచా నిల్వ ఉంచిన గోదాములో పేలుళ్లు సంభవించినట్లు స్థానికులు తెలిపారు.కేరళలోని త్రిస్సూర్‌లో బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు జరిగింది. పేలుడులో 13 మంది చనిపోగా.. 40 మందికి తీవ్రగాయాలయ్యాయి. వారిలో పలువురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొంటున్నారు. సంఘటనా స్థలంలో భీకర దృశ్యాలు కన్పిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. బాణాసంచా నిల్వ ఉంచిన గోదాములో పేలుళ్లు సంభవించినట్లు స్థానికులు తెలిపారు. ఒక్కసారిగా.. భీకరంగా పేలుడు సంభవించింది.. ఏకధాటిగా.. కొన్ని నిమిషాల పాటు బాణాసంచా పేలాయి.. దీంతో ఈ ప్రాంతం భీకరంగా మారిపోయింది.. చుట్టూ దట్టమైన పొగ వ్యాపించింది..పేలుడు సంభవించినప్పుడు దూరం నుంచి తీసిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి.. భీకర పేలుడుతో స్థానికులు వణికిపోయారు.. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ జరుగుతోంది..అయితే.. వరుస పేలుళ్లు సహాయచర్యలకు విఘాతం కల్గిస్తున్నాయి.. ఎండ తీవ్రత, అధిక ఉష్ణోగ్రతలే ప్రమాదానికి కారణమని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. పేలుడు తీవ్రతకు సమీపంలోని నివాస గృహాల్లో ధ్వంసమైన కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి.త్రిశూర్‌లోని ముండతికోడ్ బాణసంచా నిల్వ కేంద్రంలో జరిగిన పేలుడులో గాయపడిన వారికి నిపుణులైన వైద్య సేవలు అందేలా చూడాలని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ ఆదేశించారు. వారి చికిత్స నిమిత్తం త్రిశూర్ వైద్య కళాశాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని కూడా ఆమె సూచించారు. అంతేకాకుండా, సంఘటనా స్థలానికి తగినన్ని అంబులెన్స్‌లను, వైద్య సిబ్బందిని పంపాలని ఆదేశాలు జారీ చేశారు.

cinema NEWS

### టాలెంటెడ్ హీరో లెజెండ్ శరవణన్ "లీడర్" సినిమా

# గ్లింప్స్ రిలీజ్

- ఏప్రిల్‌లో గ్రాండ్ రిలీజ్‌కు రాబోతున్న మూవీ




లెజెండ్ శరవణన్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "లీడర్". ఈ చిత్రాన్ని లెజెండ్ శరవణ స్టోర్స్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. దర్శకుడు ఆర్ ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో పాయల్ రాజ్ పుత్ హీరోయిన్‌గా నటిస్తోంది. "లీడర్" సినిమా ఏప్రిల్ లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ చేశారు. పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్ తో వచ్చిన "లీడర్" గ్లింప్స్ ఆకట్టుకుంటోంది.

**ఈ గ్లింప్స్ ఎలా ఉందో చూస్తే –** విలన్ కు చెందిన 9 కంటెయినర్లు కనిపించకుండా పోతాయి. ఆ కంటెయినర్స్ కోసం విలన్ అనుచరులు వెతుకుతుంటారు. ఒక చోట 9 కంటెయినర్లు కనిపిస్తాయి. కానీ ఆ కంటెయినర్స్ డ్రైవర్స్, రౌడీలు చనిపోయి ఉంటారు. వాళ్లను వెతుక్కుంటూ వచ్చిన రౌడీలను కూడా హీరో మట్టుబెడతాడు. ఎవరు చంపారని ఆరా తీస్తే అక్కడ ఉన్న అమ్మాయి వాళ్ల నాన్న అని తెలుస్తుంది. ఏరా నువ్వు హీరోవా అని విలన్ ఫోన్ చేసి అడిగితే, అవును హీరోనేరా ఏ బిడ్డకైనా తండ్రే హీరోరా అనే డైలాగ్ తో గ్లింప్స్ ఆకట్టుకుంది.

**ఈ సినిమా గురించి దర్శక నిర్మాతలు మాట్లాడుతూ –** కొన్ని అనుకోని పరిస్థితుల్లో అండర్ వరల్డ్ మాఫియా, పోలీసుల ఫోర్స్ మధ్య చిక్కుకున్న ఓ సాధారణ వ్యక్తి కథ ఇది. ఈ రెండు వర్గాల సంఘర్షణ మధ్య తనని తాను రక్షించుకుంటూ ఈ సాధారణ వ్యక్తి ఎలా బయటపడ్డాడు అనేది ఆద్యంత ఆసక్తికరంగా ఈ సినిమాలో ప్రేక్షకులు చూడబోతున్నారు. అని తెలిపారు. కోడి, పట్టాస్, గరుడన్ వంటి సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు ఆర్ఎస్ దురై సెంథిల్ కుమార్ "లీడర్" చిత్రాన్ని ఒక మంచి ఎంటర్ టైనర్ గా రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని జైపూర్, ఊటీ, జార్జియా, చెన్నై వంటి లొకేషన్స్ లో మాస్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో తెరకెక్కించారు. త్వరలోనే ఈ చిత్ర ఆడియోను విడుదల చేయబోతున్నారు.





## జక్కన్న- మహేష్ 'వారణాసి'.. షూటింగ్ ప్లాన్

# ఎలా ఉందంటే?

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ వారణాసిపై అభిమానుల్లో అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో శరవేగంగా కొనసాగుతోంది. తాజా షెడ్యూల్ ను సిటీలోని కోకాపేట, అల్యూమినియం ఫ్యాక్టరీ పరిసరాల్లో నాన్ స్టాప్ గా కొనసాగిస్తున్నారు. అయితే సినిమా యూనిట్ ఒక్క లొకేషన్ కే పరిమితం కాకుండా, కథకు అనుగుణంగా వేర్వేరు సెట్స్ లో సన్నివేశాలను ప్లాన్ చేస్తోంది. ఒకరోజు కోకాపేటలో, మరుసటి రోజు అల్యూమినియం ఫ్యాక్టరీలో షూటింగ్ జరుపుతూ రాజమౌళి తన స్టైల్ కు తగ్గట్టుగా భారీ సెటప్ లతో కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్స్, ఛేజింగ్ సీన్స్, కొన్ని హై వోల్టేజ్ సీక్వెన్స్ లను ప్రస్తుతం చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. డైరెక్షన్ క్రెడిట్స్ వెనుక అసలు కథ ఇదేనా? రాజమౌళి సినిమాలంటే విజువల్ గ్రాండియర్ కు పేరుంది. అందుకే ప్రతి షాట్ ను చాలా జాగ్రత్తగా, పర్ఫెక్షన్ తో తీర్చిదిద్దుతున్నారు. మహేష్ బాబు కూడా పూర్తిస్థాయిలో షూటింగ్ లో పాల్గొంటూ, తన పాత్రకు తగ్గట్టు మేకోవర్ తో కనిపిస్తున్నారని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే లుక్ టెస్టులు, యాక్షన్ రిహార్సల్స్ పూర్తి చేసి ఫుల్ స్వింగ్ లో షూటింగ్ కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, నెలాఖరులో విదేశీ షెడ్యూల్ కు మూవీ టీమ్ సిద్ధమవుతోంది. జార్జియాలో 15 రోజుల పాటు ప్రత్యేక షెడ్యూల్ ప్లాన్ చేశారు. అక్కడ ప్రకృతి అందాల మధ్య కీలక సన్నివేశాలు, కొన్ని అడ్వెంచర్ సీక్వెన్స్ లు చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. రాజమౌళి గత చిత్రాల మాదిరిగానే వారణాసి మూవీలో కూడా ఇంటర్నేషనల్ లొకేషన్లకు ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. జార్జియా షెడ్యూల్ పూర్తయ్యాక మళ్లీ హైదరాబాద్ కు తిరిగి వచ్చి నెక్స్ట్ షెడ్యూల్ షూటింగ్ ను కొనసాగించనున్నారు. సిటీలోని మరిన్ని భారీ సెట్లు నిర్మించి, కథలో కీలకమైన సీక్వెన్స్ లు పూర్తి చేయాలని యూనిట్ ప్లాన్ చేస్తోంది. షూటింగ్ షెడ్యూల్స్ ను ఎటువంటి బ్రేక్ లేకుండా సరైన విధంగా ప్లాన్ చేస్తూ సినిమా వేగంగా పూర్తి చేయాలని దర్శకుడు ప్రయత్నిస్తున్నారని వినికిడి. అయితే వారణాసిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం కావడంతో, మహేష్ బాబు కెరీర్ లోనే ఇది అతిపెద్ద సినిమా అవుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. హాలీవుడ్ స్థాయిలో యాక్షన్, అడ్వెంచర్ అంశాలతో మూవీ సాగుతుందని టాక్ వినిపిస్తోంది.

## సౌత్ మాస్ యాక్షన్ స్టైల్‌ని కాపీ కొడుతున్నారా?



సినిమాల్లోకి వ్యాపారం ప్రవేశించిన కారణంగా కళాత్మక స్వేచ్ఛను కోల్పోయామని స్టార్ హీరో షాహిద్ కపూర్ ఆవేదన చెందారు. ఇటీవలి కాలంలో బాలీవుడ్ నుంచి భారీ మాస్ యాక్షన్ సినిమాలను ప్రజలు కోరుకుంటున్నారని కూడా షాహిద్ బాహాటంగానే అభిప్రాయపడ్డారు. అయితే అతడు ఈ వ్యాఖ్యల్ని చేయడానికి కారణం లేకపోలేదు. ఇటీవలి కాలంలో క్రూరమైన హింస, యాక్షన్ అంశాలను కూడా ప్రజలు డైజెస్ట్ చేసుకుంటారని యానిమల్, మార్కో (మలయాళం) లాంటి సినిమాలు నిరూపించాయి. మంచి కథ కంటెంట్ తో పాటు మాస్ యాక్షన్ అంశాలు సరిగా కుదిరితే బ్లాక్ బస్టర్ ఖాయమని ఆ రెండు సినిమాలు నిరూపించాయి. దీనికి తోడు షాహిద్ నటించిన కబీర్ సింగ్ కూడా కొన్ని రా అండ్ రస్టిక్ అంశాలు ఉన్న సినిమా. డ్రగ్స్ అడిక్షన్, స్మోకింగ్, ఆల్కహాల్ లాంటి లక్షణాలతో హీరో పాత్ర రగ్డ్ గా ఉంటుంది. తన కెరీర్ కి బెస్ట్ హిట్ ని ఇచ్చింది ఇలాంటి ఊర మాస్ సినిమా. అందుకే షాహిద్ రెగ్యులర్ కథాంశాలతో తెరకెక్కే సినిమాలకంటే ఒక భిన్నమైన మాస్ యాక్షన్ కథాంశాలకు పట్టంగడుతున్నారనే అభిప్రాయం వ్యక్తం చేసారు. అయితే తాను మాత్రం అలాంటి సినిమాల్లో నటించడానికి అంగీకరించడం కొంచెం కష్టంగానే ఉందని అన్నారు. ప్రస్తుతం షాహిద్ -ఓ రోమియో- లాంటి భిన్నమైన సినిమాలో నటిస్తున్నాడు. ఇందులో అతడు ఒక డాన్ పాత్రలో కనిపిస్తాడు. ఈ పాత్ర కథానాయికతో అద్భుతమైన రొమాన్స్ కూడా చేస్తుంది. ఓ రోమియో ట్రైలర్ ఇటీవలే విడుదలై ఆకట్టుకుంది. ఇందులో షాహిద్ పాత్ర పూర్తి వైవిధ్యమైనది. ఇందులో షాహిద్ పోషిస్తున్న డాన్ పాత్ర సాధారణ యాక్షన్ సినిమాల్లో లాగా కాకుండా, చాలా గంభీరంగా, ఎమోషనల్‌గా ఉంటుంది. ఒక క్రూరమైన గ్యాంగ్‌స్టర్ మనసులో ఉండే ప్రేమికుడిని (రోమియో) ఈ చిత్రంలో చూడబోతున్నాం. షాహిద్ పాత్రలో మల్టీ డైమన్షన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో షాహిద్ సరైన విజయం లేక డీలా పడిపోయాడు. అందుకే ఓ రోమియో చిత్రంతో పెద్ద హిట్టు కొట్టాలని కలలు కంటున్నాడు. దానికోసం తీవ్రంగానే శ్రమించినట్టు తెలుస్తోంది. హైదర్, కమీనే లాంటి క్లాసిక్ హిట్స్ ని తెరకెక్కించిన విశాల్ భరద్వాజ్ ఈసారి కూడా షాహిద్ ని వైవిధ్యంగా చూపిస్తున్నాడని అర్థమవుతోంది. ఇక షాహిద్ అభిప్రాయం ప్రకారం చూస్తే... సౌత్ మాసాలా యాక్షన్ సినిమాలనే హిందీ బెల్ట్ లో ఆదరిస్తున్నారని నిరూపణ అయింది.



## ఆ ఆఫర్ కోసం ప్రార్థించమంటున్న మృణాల్

ఆడియన్స్‌కే కాదు, నటీనటులకు కూడా ఫలానా వారితో వర్క్ చేయాలి, ఫలానా కాంబినేషన్ లో సినిమా చేయాలనుంటుంది. ఆ కాంబినేషన్ లో నటించే ఛాన్స్ ఎప్పుడెప్పుడొస్తుందా అని వాళ్లు కూడా వెయిట్ చేస్తుంటారు. ఇప్పుడు మృణాల్ ఠాకూర్ కూడా అలాంటి ఓ కాంబినేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. టెలివిజన్ నటిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మృణాల్ తర్వాత హీరోయిన్ గా మారిన విషయం తెలిసిందే. సీతారామంతో మంచి గుర్తింపు సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన మృణాల్ ఆ సినిమాలో సీతగా నటించి అందరి మనసుల్లోనూ సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. సీతారామం తర్వాత మృణాల్ కు వరుస అవకాశాలు వచ్చినప్పటికీ ఆమె మాత్రం చాలా సెలెక్టివ్‌గా సినిమాలను ఎంచుకుంటూ కెరీర్లో సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా రాణిస్తున్నారు.మనోళ్ల గ్యాప్‌తో దూసుకుపోతున్న పర హీరోలు! డెకాయిట్ లో విభిన్న పాత్ర సీతారామం తర్వాత హాయ్ నాన్న తో మరో హిట్ ను అందుకున్న మృణాల్, ఓ వైపు తెలుగులో సినిమాలు చేస్తూనే మరోవైపు బాలీవుడ్ లోనూ అవకాశాలను అందుకుంటున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో అడివి శేష్ సరసన డెకాయిట్ అనే సినిమాలో నటిస్తున్నారు మృణాల్. ఈ సినిమాలో మృణాల్ పాత్ర చాలా కొత్తగా ఉండబోతున్నట్టు ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, టీజర్ చూస్తే అర్థమవుతుంది. అల్లు అర్జున్ మూవీలో మృణాల్ ఇక అసలు విషయానికొస్తే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా, అట్లీ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటించనున్న ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లకు కూడా స్కోప్ ఉందని, ఆ ఇద్దరిలో ఒకరిగా మృణాల్ ఎంపికయ్యారని ఎప్పట్నుంచో వార్తలొస్తున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో భాగంగా మృణాల్ ను అల్లు అర్జున్ తో చేయబోయే సినిమా గురించి హోస్ట్ అడిగారు. ఆ ప్రశ్నకు ఆశ్చర్యపోయిన మృణాల్, నేను అల్లు అర్జున్ సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్నానా? అది నిజంగా జరగాలని ప్రార్థించమని, అనుకున్నట్టు జరిగితే దాన్ని సెలబ్రేట్ చేసుకోవడంతో పాటూ మళ్లీ మరో ఇంటర్వ్యూ ఇస్తానని మృణాల్ చెప్పడంతో అల్లు అర్జున్- అట్లీ మూవీలో మృణాల్ నటించడం లేదనే విషయంలో అందరికీ క్లారిటీ వచ్చింది. ఇక అల్లు అర్జున్- అట్లీ సినిమా గురించి చెప్పాలంటే ఈ మూవీ ఏఏ22 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతోంది. సైన్స్ ఫిక్షన్ యాక్షన్ డ్రామాగా ఈ మూవీ రూపొందుతుంది. పుష్ప2 తర్వాత బన్నీ నుంచి వస్తున్న సినిమా కావడంతో అందరికీ దీనిపై భారీ అంచనాలున్నాయి. ఈ మూవీలో హీరో క్యారెక్టర్ మూడు విభిన్న కోణాల్లో ఉంటుందని సమాచారం. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో భారీ వీఎఫ్ఎక్స్ ఉండనున్నాయి.

## 'రామాయణ' కోసం మేకర్స్ భారీ ప్లాన్ రెడీ!



రామాయణ గాథ ఆధారంగా ఇప్పటి వరకు ఎన్నో సినిమాలొచ్చాయి. ఇప్పుడు ఇదే గాథతో బాలీవుడ్‌లో అత్యంత భారీ స్థాయిలో రామాయణని రూపొందిస్తున్నారు. దంగల్ మూవీతో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దర్శకుడు నితేష్ తివారీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి సీతారాములుగా నటిస్తున్న ఈ మూవీలో హను మంతుడిగా సన్నీడియోల్, రావణుడిగా యష్ నటిస్తున్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ మూవీని ఐమ్యాక్స్ వెర్షన్‌లో అత్యంత ఆధునిక టెక్నాలజీతో రూపొందిస్తున్నారు. యష్, నమిత్ మల్హోత్రా సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ కోసం ఏకంగా రూ.1600 కోట్ల మేర ఖర్చు చేస్తున్నట్టుగా ఇన్ సైడ్ టాక్. దేశ వ్యాప్తంగానే కాకుండా వరల్డ్ వైడ్‌గా హాట్ టాపిక్‌గా మారిన ఈ సినిమా కోసం పదివేల మంది నటీనటులు, టెక్నీషియన్స్ పని చేస్తున్నారు.

హాలీవుడ్ పాపులర్ మూవీస్ అవతార్, డ్యూన్ వంటి సినిమాలకు వర్క్ చేసిన టెక్నీషియన్స్ కంటే ఎక్కువ మంది ఈ మూవీ కోసం వర్క్ చేస్తుండటం, హాలీవుడ్ టెక్నీషియన్‌లు, వీఎఫ్ ఎక్స్ కంపనీలు వర్క్ చేస్తుండటంతో ఈ సినిమా ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండియాగా మారింది. ఇంట్రడక్షన్ పేరుతో విడుదల చేసిన వీడియో ఇప్పటికే నెట్టింట వైరల్‌గా మారి సినిమాపై అంచనాల్ని తారా స్థాయికి చేర్చింది. రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్ షూటింగ్ మొత్తంపూర్తయింది. 2026 దీపావళికి మొదటి భాగాన్ని భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు కూడా. ఇక రెండవ పార్ట్‌కు సంబంధించిన రిలీజ్ టైమ్‌ని కూడా అనౌన్స్ చేసేశారు. దీన్ని 2027 దీపావళికి రిలీజ్ చేయబోతున్నారు. ఎండో భాగానికి సంబంధించిన కీలక ఘట్టాల షూటింగ్ కొంత వరకు బ్యాలెన్స్‌గా ఉందని తెలిసింది. లైఫ్ లో అదొక్కటే చాలంటున్న హీరోయిన్ ఇప్పటి వరకు ఇందులోని క్యారెక్టర్ లుక్స్‌ని డైరెక్ట్‌గా రివీల్ చేయని మేకర్స్ ఇందు కోసం ప్రత్యేకంగా ఓ డేట్‌ని ఫిక్స్ చేసుకున్నట్టుగా తెలిసింది.

# బాప్‌రే.. బ్లూ బెర్రీస్ తింటే ఇన్ని లాభాలా..?

# అస్సలు విడిచిపెట్టకండోయ్..

**మార్కెట్‌లో మనకు ఎన్నో రకాల పండ్లు లభిస్తాయి. కానీ, మనం కొన్ని రకాల పండ్లను చాలా తక్కువగా తింటాం.. అలాంటి అరుదైన పండ్లలో బ్లూబెర్రీస్‌ని తరచూ తినటం వల్ల ఆడవాళ్లకు ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ బ్లూబెర్రీస్ ను తింటే ఇమ్యూన్ సిస్టమ్ బూస్ట్ అవుతుంది. ఇందులో విటమిన్ సి సమృద్ధిగా లభించడం వల్ల ఈ బెనిఫిట్ అందుతుంది. బ్లూబెర్రీస్ ను డైట్ లో ఇంక్లూడ్ చేసుకోవడం వల్ల కలిగే హెల్త్ బెనిఫిట్స్ ఏంటో ఇక్కడ చూద్దాం..**

పోషకాహార నిపుణుల ప్రకారం బ్లూబెర్రీస్‌లో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. వీటిలో ఫైబర్, విటమిన్ సి, విటమిన్ కే, మాంగనీస్ సమృద్ధిగా లభిస్తుంది. వాటర్ కంటెంట్ అధికంగా ఉంటుంది. కేలరీస్ కూడా తక్కువే. ఒక బౌల్ బ్లూబెర్రీస్ లో దాదాపు 84 కేలరీలుంటాయి. 15 గ్రాముల కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. బెర్రీస్ లో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా సమృద్ధిగా లభిస్తాయి. పోషకాహార నిపుణుల ప్రకారం బ్లూబెర్రీస్ లో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. వీటిలో ఫైబర్, విటమిన్ సి, విటమిన్ కే, మాంగనీస్ సమృద్ధిగా లభిస్తుంది. వాటర్ కంటెంట్ అధికంగా ఉంటుంది. కేలరీస్ కూడా తక్కువే. ఒక బౌల్ బ్లూబెర్రీస్ లో దాదాపు 84 కేలరీలుంటాయి. 15 గ్రాముల కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. బెర్రీస్ లో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా సమృద్ధిగా లభిస్తాయి. బ్లూబెర్రీస్ లో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి క్యాన్సర్ కారకాలు అలాగే డీఎనచవతీతీచను డేమేజ్ చేసే ఫ్రీ రాడికల్స్ నుంచి బాడీను ప్రొటెక్ట్ చేస్తాయి. ఏజింగ్ సైన్స్ ను తగ్గిస్తుంది. ఈ పండులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్ ప్రాపర్టీస్ వల్ల ఇదంతా సాధ్యమవుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి బాడీను ప్రొటెక్ట్ చేయడానికి బ్లూబెర్రీస్ హెల్ప్ చేస్తాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

బ్లూబెర్రీస్ లో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి క్యాన్సర్ కారకాలు అలాగే డీఎనచవతీతీచను డేమేజ్ చేసే ఫ్రీ రాడికల్స్ నుంచి బాడీను ప్రొటెక్ట్ చేస్తాయి. ఏజింగ్ సైన్స్ ను తగ్గిస్తుంది. ఈ పండులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్ ప్రాపర్టీస్ వల్ల ఇదంతా సాధ్యమవుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి బాడీను ప్రొటెక్ట్ చేయడానికి బ్లూబెర్రీస్ హెల్ప్ చేస్తాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. బ్లూ బెర్రీస్ వల్ల లభించే మరొక ఆరోగ్య ప్రయోజనమిది. బ్లూబెర్రీస్ ను డైట్ లో భాగంగా చేసుకుంటే బ్లడ్ ప్రెజర్ తగ్గుతుంది. దాంతో, హార్ట్ డిసీజ్ రిస్క్ కూడా తగ్గుతుంది. బ్యాడ్ కొలెస్ట్రాల్ ను తగ్గించేందుకు హెల్ప్ చేస్తాయి. దాంతో హార్ట్ డిసీజ్ రిస్క్ కూడా తగ్గుతుంది. బ్రెయిన్ ఫంక్షన్ ను ఇంప్రూవ్ చేసేందుకు బ్లూబెర్రీ హెల్ప్ చేస్తుందట.



బ్లూ బెర్రీస్ వల్ల లభించే మరొక ఆరోగ్య ప్రయోజనమిది. బ్లూబెర్రీస్ ను డైట్ లో భాగంగా చేసుకుంటే బ్లడ్ ప్రెజర్ తగ్గుతుంది. దాంతో, హార్ట్ డిసీజ్ రిస్క్ కూడా తగ్గుతుంది. బ్యాడ్ కొలెస్ట్రాల్ ను తగ్గించేందుకు హెల్ప్ చేస్తాయి. దాంతో హార్ట్ డిసీజ్ రిస్క్ కూడా తగ్గుతుంది. బ్రెయిన్ ఫంక్షన్ ను ఇంప్రూవ్ చేసేందుకు బ్లూబెర్రీ హెల్ప్ చేస్తుందట. చర్మంపై ముడతలకు కారణమయ్యే అంశాలే బ్రెయిన్ ఫంక్షన్ పై కూడా ప్రభావం చూపుతాయట.

అంతేకాదు..ఆడవారిలో యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ (యూటీఐ) లను ప్రివెంట్ చేయడానికి మేలు చేస్తాయి. ఇటువంటి ఇన్ఫెక్షన్స్ మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయి కాబట్టి బ్లూబెర్రీస్ వల్ల మహిళలకు ఈ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది అనంటున్నారు. చర్మంపై ముడతలకు కారణమయ్యే అంశాలే బ్రెయిన్ ఫంక్షన్ పై కూడా ప్రభావం చూపుతాయట.

అంతేకాదు..ఆడవారిలో యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ (యూటీఐ) లను ప్రివెంట్ చేయడానికి మేలు చేస్తాయి. ఇటువంటి ఇన్ఫెక్షన్స్ మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయి కాబట్టి బ్లూబెర్రీస్ వల్ల మహిళలకు ఈ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది అనంటున్నారు.





టైప్ 2 డయాబెటిస్ రిస్క్ బ్లూబెర్రీస్ వల్ల తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. వారంలో దాదాపు మూడు సార్లు బ్లూబెర్రీస్ తినటం వల్ల టైప్ 2 డయాబెటిస్ రిస్క్ దాదాపు ఏడు శాతం వరకు తగ్గుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. బ్లూబెర్రీస్ లో ఉండే యాంథోసియానిన్స్ అనేవి ఇన్సులిన్ సెన్సిటివిటీపై అలాగే గ్లూకోజ్ మెటబాలిజంపై ప్రభావం చూపుతాయట. టైప్ 2 డయాబెటిస్ రిస్క్ బ్లూబెర్రీస్ వల్ల తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. వారంలో దాదాపు మూడు సార్లు బ్లూబెర్రీస్ తినటం వల్ల టైప్ 2 డయాబెటిస్ రిస్క్ దాదాపు ఏడు శాతం వరకు తగ్గుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. బ్లూబెర్రీస్ లో ఉండే యాంథోసియానిన్స్ అనేవి ఇన్సులిన్ సెన్సిటివిటీపై అలాగే గ్లూకోజ్ మెటబాలిజంపై ప్రభావం చూపుతాయట.

## జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే..

# ఈ ఆహారాలను రోజూ తీసుకోవాల్సిందే..!

**తాజా పండ్లు, కూరగాయలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చన్న సంగతి అందరికీ తెలిసిందే. కానీ తాజా పండ్లు, కూరగాయలు పొట్టలో మైక్రోబయోమ్ పై, శరీరం మొత్తం మెటబాలిక్ ఆరోగ్యంపై ఎలా ప్రభావాన్ని చూపుతాయో చాలా మందికి తెలియదు. శరీరంలో ఇతర అవయవాలపై ఏవిధంగా శ్రద్ధ చూపిస్తామో జీర్ణవ్యవస్థ ఆరోగ్యంపై కూడా అదేవిధంగా శ్రద్ధ చూపించడం చాలా అవసరం. జీర్ణవ్యవస్థను రెండవ మెదడు అని కూడా పిలుస్తూ ఉంటారు. జీర్ణక్రియకు, రోగనిరోధక శక్తికి, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి జీర్ణవ్యవస్థ ఆరోగ్యం చాలా ముఖ్యం. జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మొత్తం శరీర శ్రేయస్సును పెంపొందిస్తుంది. చాలా మంది తీసుకునే ఆహారం జీర్ణవ్యవస్థ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. సరైన ఆహారం పొట్టలో మంచి బ్యాక్టీరియా శాతాన్ని మెరుగుపరుస్తుంది. ఫైబర్, ప్రీబయోటిక్, ప్రోబయోటిక్ ఎక్కువగా ఉన్న పదార్థాలను తీసుకోవడం వల్ల పొట్టలో మంచి బ్యాక్టీరియా పెరిగి మెటబాలిక్ ఆరోగ్యం మెరుగుపడుతుంది. పొట్ట ఆరోగ్యాన్ని, పొట్టలో మంచి బ్యాక్టీరియాను పెంచే అనేక రకాల పండ్లు, కూరగాయలు అనేకం అందుబాటులో ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల పొట్ట ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం మెరుగుపడుతుంది. పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కొన్ని రకాల పండ్లు, కూరగాయల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.**



**ఆపిల్, అరటి పండు..**

ఆపిల్ లో పెక్టిన్ అనే ఫైబర్ ఉంటుంది. ఇది ఒక ప్రీబయోటిక్ ఫైబర్. పొట్టలో మంచి బ్యాక్టీరియాకు ఇది ఆహారంగా పని చేస్తుంది. ఆపిల్స్ ను తీసుకోవడం వల్ల పొట్టలో బ్యాక్టీరియా సమతుల్యంగా ఉంటుంది. జీర్ణక్రియ పెరుగుతుంది. మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అరటి పండ్లను తీసుకోవడం ద్వారా కూడా పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. వీటిల్లో రెసిస్టెంట్ స్టార్చ్ పుష్కలంగా ఉంటుంది. ఇది ప్రీబయోటిక్ గా పని చేస్తుంది.

పేగులో మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించడంలో ఇది దోహదపడుతుంది. అరటిపండ్లను తీసుకోవడం వల్ల పేగు కదలికలు ఎక్కువగా ఉంటాయి. మలబద్ధకం సమస్య నుండి సులభంగా బయటపడవచ్చు. సున్నితమైన పొట్ట ఉన్న వారు అరటిపండ్లు తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, యాసిడ్ రిఫ్లెక్స్ వంటి సమస్యలు తగ్గుతాయి.

ఆకుకూరలు కూడా పుష్కలంగా ఫైబర్‌ను, యాంటీ ఆక్సిడెంట్లను, విటమిన్లను కలిగి ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పేగు కదలికలు ఎక్కువగా ఉంటాయి. తద్వారా మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆకుకూరలను తీసుకోవడం వల్ల పేగులో మంచి బ్యాక్టీరియా శాతం పెరుగుతుంది. జీర్ణవ్యవస్థలో మంట తగ్గుతుంది. వీటిలో ఉండే మెగ్నీషియం జీర్ణవ్యవస్థలోని కండరాలు సరిగ్గా పనిచేయడంలో సహాయపడుతుంది.

**క్యారెట్లు, చిలగడదుంపలు..**

ఇక చిలగడదుంపల్లో కూడా కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిలో బీటా కెరోటిన్, ఆంథోసైనిన్లు వంటి యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల పేగులో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుదల చక్కగా ఉంటుంది. పేగు కదలికలు మెరుగుపడతాయి. వీటిలో ఉండే ఫైబర్ ప్రీబయోటిక్ గా పని చేస్తుంది. చిలగడదుంపలో ఉండే ఫైబర్, స్టార్చ్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడతాయి. ఇవి పొట్టలో వాపును తగ్గించి మొత్తం జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయి. అలాగే క్యారెట్ లలో ఫైబర్ తో పాటు బీటాకెరోటీన్ కూడా పుష్కలంగా ఉంటుంది. పొట్టలో వాపును తగ్గించడంలో, రోగనిరోధకత శక్తిని పెంచడంలో ఇవి దోహదపడతాయి. వీటిలో ఉండే ఫైబర్ పొట్టలో మంచి బ్యాక్టీరియాను పెంచడంతో పాటు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల పేగు కదలికలు మెరుగుపడి మలబద్ధకం సమస్య తగ్గుతుంది. జీర్ణవ్యవస్థ లైనింగ్ ను దెబ్బతినకుండా కాపాడడంలో క్యారెట్ లు ఎంతో సహాయపడతాయి.

**అవకాడోలు..**

అవకాడోలు ఫైబర్ తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రీబయోటిక్ సమ్మేళనాలతో ఉంటాయి. ఇవి గట్ మైక్రోబయోమ్ ను పెంచడంలో సహాయపడతాయి. జీర్ణ సమస్యలు ఉన్నవారికి అవకాడోలు ప్రయోజనకరంగా ఉంటాయి. వీటిలో కరిగే, కరగని రెండు రకాల ఫైబర్ ఉంటుంది కనుక వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. వీటిలో ఉండే ప్రీబయోటిక్ సమ్మేళనాలు గట్ బ్యాక్టీరియాను పోషించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ విధంగా తాజా పండ్లు, కూరగాయలు పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయని పొట్ట ఆరోగ్యం బాగుంటేనే శరీరం మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుందని వైద్యులు చెబుతున్నారు. కనుక శరీరానికి హానిని కలిగించే జంక్ ఫుడ్ కు బదులుగా అందరూ పండ్లు, కూరగాయలు, ఆకుకూరలను ఆహారంగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## రక్తపోటు ఉన్నవారు ఏయే ఆహారాలను తీసుకోవాలి.. వేటిని మానేయాలి..?



మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది రక్తపోటు బారిన పడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా యువత ఈ సమస్య బారిన ఎక్కువగా పడుతున్నారు. ఒక్కసారి రక్తపోటు సంబంధిత మాత్రలు వాడడం మొదలు పెడితే వాటిని జీవితాంతం వాడాల్సిందే. అలాగే రక్తపోటు గుండె జబ్బులు, స్ట్రోక్ లు వచ్చే అవకాశాలను పెంచుతుంది. కనుక రక్తపోటును అదుపులో ఉంచుకోవడంతో పాటు ఈ సమస్య బారిన పడకుండా ఎవరిని వారు కాపాడుకోవాలి. జీవనశైలిలో, ఆహారపు అలవాట్లల్లో కొన్ని మార్పులు చేసుకోవడం వల్ల రక్తపోటును సులభంగా తిప్పికొట్టవచ్చు. అలాగే ఈ మార్పులు రక్తపోటు బారిన పడకుండా కాపాడడంలో కూడా ఎంతో సహాయపడతాయి. రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి జీవనశైలిలో చేసుకోదగిన మార్పుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**పొటాషియం ఉండే ఆహారాలు..** ప్రతిరోజూ వ్యాయామం చేయాలి. రోజూ 30 నుండి 40 నిమిషాల పాటు వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటు స్థాయిలు అదుపులో ఉండాలంటే శరీర బరువు అదుపులో ఉండడం కూడా చాలా ముఖ్యం. కనుక క్రాష్ డైట్స్ వంటి వాటితో కాకుండా ఆరోగ్యంగా బరువు తగ్గేలా చూసుకోవాలి. అలాగే చక్కెర కలిగిన ఆహారాలను తీసుకోవడం మానేయడం ద్వారా కూడా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉన్న ఆహారాలను కూడా తీసుకోవడం తగ్గించాలి. దీని వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటుతో బాధపడే వారు అరటిపండ్లు, చేపలు, పాలు, చిలగడదుంపలు వంటి పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇటువంటి ఆహారాలు రక్తపోటును తగ్గించడంలో ఎంతో సహాయపడతాయి. అయితే మూత్రపిండాల వ్యాధులతో బాధపడే వారు మాత్రం పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.

**గ్రీన్ టీ, సెలెరీ జ్యూస్..** అలాగే ఉప్పును తీసుకోవడం తగ్గించాలి. ఉప్పును తక్కువగా తీసుకోవడం వల్ల కొందరిలో రక్తపోటు అదుపులో ఉంటుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటును పెంచుతాయి. కనుక వీటికి కూడా దూరంగా ఉండడం మంచిది. ధూమపానం కారణంగా కూడా రక్తపోటు పెరుగుతుంది. ధూమపానాన్ని మానేయడం వల్ల హృదయనాళ ఆరోగ్యం మెరుగుపడుతుంది. తద్వారా రక్తపోటు స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తపోటుకు కారణాల్లో ఒత్తిడి కూడా ఒకటి. కనుక ఒత్తిడి దరి చేరకుండా చూసుకోవాలి. యోగా, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. అలాగే డార్క్ చాక్లెట్ కూడా రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్ లో 60 శాతం కోకో ఉండేలా చూసుకోవాలి. గ్రీన్ టీ, సెలెరీ జ్యూస్ వంటివి కూడా రక్తపోటును తగ్గించడంలో దోహదపడతాయి. అల్లం తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్న సంగతి తెలిసిందే. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించడంతో పాటు రక్తపోటును తగ్గించడంలో కూడా అల్లం సహాయపడుతుంది.

**మెగ్నీషియం ఉండే ఆహారాలు..** నిద్రలేమి కూడా రక్తపోటును పెంచుతుంది. కనుక రోజూ 6 నుండి 8 గంటల పాటు నాణ్యమైన నిద్ర పోయేలా చూసుకోవాలి. పచ్చి వెల్లుల్లిని లేదా వెల్లుల్లి పొడి తీసుకోవడం ద్వారా కూడా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు గుడ్లు, గింజలు, శనగలు వంటి ఆహారాలు కూడా రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. ఆల్కహాల్ ను తీసుకోవడం మానేయడం ద్వారా కూడా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. కూరగాయలు, పాల ఉత్పత్తులు, చిక్కుళ్లు, చికెన్, తృణ ధాన్యాలు వంటి ఆహారాలు మెగ్నీషియంను కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కూడా రక్తపోటును తగ్గించుకోవచ్చు. బెర్రీ జాతికి చెందిన పండ్లల్లో పాలీఫినాల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉండడంతో పాటు హృదయ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. తగిన ఆహారాలను తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుకోవడంతో పాటు రక్తపోటు బారిన పడకుండా ఎవరిని వారు కాపాడుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే ఈ చిట్కాలను పాటించినప్పటికి రక్తపోటు అదుపులో ఉండకపోతే వెంటనే వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com